


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :263 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 01 - ఏప్రిల్ - 2026

## చమురు కావాలంటే రెండే దారులు.. అమెరికా లేదా హర్మూజ్ వెళ్లి తెచ్చుకోండి..!



ఒకటి అమెరికా నుంచి చమురు కొనడం లేదంటే హర్మూజ్ జలసంధి నుంచి చమురు నౌకలను సురక్షితంగా రప్పించుకోవడం అని ట్రంప్ సలహా ఇచ్చారు.

'హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగానే బ్రిటన్‌తో పాటు మాతో సహకరించడానికి నిరాకరించిన దేశాలకు ముడి చమురు లభించడం లేదు.

ఢిల్లి : పశ్చిమాసియాలో యుద్ధ తీవ్రత కారణంగా నాటో సభ్య దేశాలతో పాలు పలుదేశాల్లో చమురు కొరత ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో అమెరికా అధ్యక్షుడు డొడొనాల్డ్ ట్రంప్ తమకు సహరించని మిగతా..2లో

## రేపటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..



గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మార్జిన్ రూ.16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ మిగతా..2లో

## తెలంగాణకు వడగళ్ల గండం..
## ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



- వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.
- జిల్లాల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలు పడే ప్రమాదం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు.
- ఈ అకాల మార్పుల దృష్ట్యా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 'పహిల్వాన్' భాష
# మాట్లాడుతున్నారు

- పహిల్వాన్ల భాషను మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు.
- అసెంబ్లీలో తమ గొంతు నొక్కివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.
- గడిచిన రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి సభలో మాట్లాడిన ఎన్నో అనాగరిక వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు.



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలసీలను గాలికి వదిలేసి, పహిల్వాన్ల భాషను మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో పాలసీలు ఉంటాయి కానీ పహిల్వాలు, కుస్తీ పోటీలు ఉండవని ఎద్దేవా చేశారు. అసెంబ్లీని కుస్తీల పోటీగా మార్చారని మండిపడ్డారు. కత్తులతో కోలాటంలో తలలు తీసేస్తామని మరో ఎమ్మెల్యే వ్యాఖ్యానించారని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. గడిచిన రెండున్నర సంవత్సరాలలో రేవంత్ రెడ్డి సభలో మాట్లాడిన ఎన్నో అనాగరిక వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వం వైఫల్యాలను నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. అసెంబ్లీని కూడా ఈ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు నడుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీ బ్రేక్ పేరుతో, రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నారని, ముఖ్యమంత్రి కేరళ నుంచి వస్తున్నారని, ఆర్థిక మంత్రి ప్రిపేర్ అవుతున్నారని, లంచ్ బ్రేక్ అంటూ ఇలా వివిధ కారణాలతో సభను గంటల పాటు వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మండిపడ్డారు. కావాలని సభను రాత్రి వరకు నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభను 30వ తేదీనే నిరవధిక వాయిదా వేశారని ఆరోపించారు. మిగతా..2లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి
# సీఐడీ నోటీసులు

- బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం ఈ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.
- నోటీసులను పట్టించుకోవాలని, దర్యాప్తునకు సహకరించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవకు సంబంధించిన కేసులో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్‌లోని సీఐడీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసులిచ్చారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం ఈ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర వద్ద జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేశారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం.నం. 30/2026 కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సీఐడీకి అప్పగించింది. ఈ క్రమంలో ఈ కేసు సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది. ఇందులో భాగంగానే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులిచ్చింది. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులను అడ్డుకోవడంతో మిగతా..2లో

## ఎల్డీఎఫ్ గెలుపును కోరుకుంటున్న మోదీ..
## విమర్శలు గుప్పించిన రాహుల్



- సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు.
- బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు

కన్నూరు: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు.

## ప్రపంచ మార్కెట్ లో విశ్వసనీయ
## సెమీకండక్టర్ సప్లయర్ గా భారత్

- గుజరాత్‌లోని సనంద్‌లో క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ
- ఇది కేవలం పారిశ్రామిక విధానం మాత్రమే కాదు, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని వెల్లడి



ఢిల్లి : దేశంలోని ప్రతి ఉత్పత్తి రంగంలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా గత బడ్జెట్లో తాము సెమీకండక్టర్ మిషన్ 2ను ప్రారంభించామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని సనంద్‌లో క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపచం సెమీకండక్టర్ సప్లై చైన్ లో ఒక భారతీయ కంపెనీ చేరడం చాలా గర్వకారణమని అన్నారు. ప్రపంచ మార్కెట్లో విశ్వసనీయ సెమీకండక్టర్ సరఫరాదారుగా భారత్ తన పాత్రను బలోపేతం చేసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొవిడ్ -19 మహమ్మారి సమయంలో సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడినప్పుడు, భారత్ సెమీకండక్టర్ తయారీకి కేంద్రంగా మారాలని మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. అందుకే భారత్ 2021లో సెమీకండక్టర్ మిషన్ ను ప్రారంభించిందని ఆయన అన్నారు. అయితే ఇది కేవలం ఒక పారిశ్రామిక విధానం మాత్రమే కాదని, భారతదేశ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. 21వ శతాబ్దపు మార్పులకు భారత్ కేవలం ఒక సాక్షిగా కాకుండా, ఆ మార్పునకు నాయకత్వం మిగతా..2లో

## బంగాల్ లో ఓటర్ల
# హక్కులకు ముప్పు

- ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారన్న ఆరోపణ
- ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను చేర్చే ప్రయత్నం చేస్తున్న బీజేపీపై విమర్శలు

### ఈసీకి లేఖ రాసిన మమతా బెనర్జీ




ఢిల్లి: బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికల కమిడషన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎస్ ఐఆర్ ప్రక్రియ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు మూడు పేజీల లేఖ రాసిన మమత, ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. "ఒక రాజ్యాంగ సంస్థ నుంచి ఆశించే ప్రమాణాలు ఇవి కావు" అని ఆమె లేఖలో స్పష్టం చేశారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం ఈసీ బాధ్యత అని గుర్తుచేశారు. ఇక బంగాల్‌లో ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరుగగా, మే 4న ఫలితాలు వెల్లడించనున్నారు. ఇదే సమయంలో, బీజేపీపై కూడా మమతా ఘాటు విమర్శలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ ఓటర్లను బంగాల్ ఓటర్ల జాబితాలో మిగతా..2లో

## అట్టడుగు స్థానం నుంచి అగ్రస్థానానికి..
## అదరగొట్టిన పవన్ కళ్యాణ్
## పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ



- రాష్ట్రంలో అధికార మార్పిడి చోటుచేసుకున్న తర్వాత ఆ శాఖను పవన్ కళ్యాణ్ ఏరికోరి తీసుకున్నారు.
- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకుగానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి,

## ఏపీలో చేనేతలకు
# 'పవర్' గిఫ్ట్...



- ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది.
- అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది.
- అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది.

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక కానుక అందించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. దీని కింద చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు మిగతా..2లో

## ధైర్యంగా ఉండండి..
# అండగా ఉంటాం..
## చల్లపల్లి బాధితులతో మంత్రి

- కృష్ణా జిల్లా చల్లపల్లి పేలుడు ఘటన బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు.
- బాధితులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు మంత్రి సూచించారు.



అమరావతి, మార్చి 31: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా ప్రమాద బాధితులను మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలవడం పట్ల మంత్రి విచారం వ్యక్తం చేశారు. మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు మంత్రి హామీ ఇచ్చారు. దీపావళి సమయంలో మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్...

(మరమగ్గాలకు) 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, సంక్షోభంలో ఉన్న చేనేత వృత్తికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. వీరిలో సుమారు 93,000 చేనేత మగ్గాల కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ రాయితీ ద్వారా ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ.8,640 ఆదా కానుండగా, ఒక్కో పవర్‌లూమ్ యూనిట్‌కు ఏటా రూ.21,600 వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ముడిసరుకు, రంగుల అద్దకం, నేత పనులకు విద్యుత్ అత్యవసరం కావడంతో, ఈ ఉచిత సరఫరా వారి ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించనుంది. ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది. దీంతో పాటు రూ.5 కోట్ల విలువైన త్రిఫ్ట్ ఫండ్ నిధులను సహకార సంఘాలకు విడుదల చేసింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీ, ముడిసరుకులపై 15 శాతం సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. చిన్న తరహా క్లస్టర్ల అభివృద్ధికి రూ.10.44 కోట్లు కేటాయించింది. అంతేకాకుండా, చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేర్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. తాజాగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

# ధైర్యంగా ఉండండి.. అండగా ఉంటాం..

అక్రమ వ్యాపారం చేసిన వారి వద్ద స్వాధీనం చేసుకున్న టపాసులను తరలిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని మంత్రి తెలిపారు. ముగ్గురు కూడా వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందుతోందన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఉదయం చల్లపల్లి పోలీస్ వాహనంలో పేలుడు సంభవించింది. దీపావళి సందర్భంగా సీజ్ చేసిన టపాసులను పోలీసు వాహనంలో తరలిస్తుండగా ప్రమాదం జరిగింది. వాహనంలోని టపాసులు ఒక్కసారిగా పేలడంతో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఎస్సై సహా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

## రేవంత్ రెడ్డి అసెంబ్లీలో 'పహిల్వాన్' భాష మాట్లాడుతున్నారు

కేరళ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అవసరమేమో కానీ తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ శాసనసభ్యులకు ప్రజా సమస్యలు ముఖ్యమని అన్నారు.

### రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు తేడా లేదు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు పెద్దగా తేడా లేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయని అన్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లాంటి వారు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారని గుర్తు చేశారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పిందని వెల్లడించారు. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వస్తున్నాయని తెలిపారు. సీఆర్ పాటిల్ తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని అడిగితే సమాధానం వస్తుందని అన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రూ.50 కోట్లు ఖర్చు చేస్తే మరో 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని రెండేళ్ల నుంచి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించడం లేదని ఆరోపించారు. మా మీద కోపం ఉంటే తీర్చుకోవచ్చు... కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపించవద్దని కోరారు.

# రేపటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళ్లుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

# ఎల్డీఎఫ్ గెలుపును కోరుకుంటున్న మోదీ..
# విమర్శలు గుప్పించిన రాహుల్

బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు.

### రెండు సిద్ధాంతాల మధ్య పోరు

ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు.

### శబరిమలపై ఎందుకు మౌనం?

ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

# తెలంగాణకు వడగళ్ల గండం..
# ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

తెలంగాణలో రాగల రెండు రోజుల పాటు అకాల వర్షాలు, వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా నేడు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వానలు పడే ప్రమాదం ఉండటంతో అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. రేపు కూడా కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల్లో ఇదే తరహా వాతావరణం కొనసాగుతుందని, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అటు రాజధాని హైదరాబాద్‌లో సైతం నేడు, రేపు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో తుపాను తరహా వాతావరణం నెలకొనే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ అకాల మార్పుల దృష్ట్యా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే భారీ ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద ఉండవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని వాతావరణ కేంద్రం విజ్ఞప్తి చేసింది. ద్రోణి ప్రభావం మరియు గాలుల కలయిక కారణంగానే ఈ అకాల మార్పులు సంభవిస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు



పాటు, రహదారిపై అనధికారికంగా గుమిగూడి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడం వంటి ఆరోపణలతో కేసు నమోదైందని సీఐడీ అధికారులు నోటీసులో తెలిపారు. అదే సమయంలో పోలీసు అధికారులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, బెదిరింపులకు దిగడం వంటివి చేశారని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయని అన్నారు. ఈ నేపథ్యంలో కేసు దర్యాప్తు కోసం కౌశిక్ రెడ్డి ఏప్రిల్ 4వ తేదీ ఉదయం 11.30 గంటలకు విచారణకు హాజరుకావాలని సూచించారు. నోటీసులను పట్టించుకోవాలని, దర్యాప్తునకు సహకరించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రపంచ మార్కెట్ లో విశ్వసనీయ సెమీకండక్టర్ సప్లయర్ గా భారత్

మొదటి పేజి తరువాయి

వహించే సంకల్పంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు.

### క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్ విశేషాలు

మంగళవారం గుజరాత్‌లోని సనంద్‌లో క్రైనెస్ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మైక్రాన్ ప్లాంట్ తర్వాత దేశంలో అందుబాటులోకి వచ్చిన రెండో అతిపెద్ద సెమీకండక్టర్ యూనిట్ ఇదే కావడం విశేషం. సుమారు రూ.3,300 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఈ ప్లాంట్, చిప్‌ల తయారీలో భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించనుంది. ఇక్కడ ప్రధానంగా అడ్వాన్స్‌డ్ ఇంటెలిజెంట్ పవర్ మాడ్యూల్స్-'ఐపీఎం'లను తయారు చేస్తారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక మోటార్ డ్రైవ్‌లు, గృహోపకరణాల్లో విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి ఈ ఐపీఎంలు ఎంతో కీలకం. ఆటోమోటివ్, ఇండస్ట్రియల్ అప్లికేషన్లకు అవసరమైన కాంపాక్ట్, రిలయబుల్ పవర్ స్విచింగ్ సెమీకండక్టర్లను ఈ ప్లాంట్‌లో ఉత్పత్తి చేయనున్నారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఈ ప్లాంట్ నుంచి రోజుకు 63.3 లక్షల యూనిట్ల ఉత్పత్తి జరగనుంది. భారత చిప్ ఎకోసిస్టమ్‌లో ఉన్న అంతరాన్ని పూరించడమే కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్



మార్కెట్‌లో భారత్ కీలక శక్తిగా ఎదగడానికి ఈ ప్లాంట్ దోహదపడనుంది.

సమ్రాట్ సంప్రతి మ్యూజియం ప్రారంభం

మరోవైపు, మహావీర్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కోబా గ్రామంలో నిర్మించిన సమ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. మహావీర్ జైన ఆరాధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ మ్యూజియాన్ని జైన గురువుల సమక్షంలో మోదీ ఆవిష్కరించారు. జైన వారసత్వం, అహింసా విలువల చాటిచెప్పేలా ఈ మ్యూజియాన్ని తీర్చిదిద్దారు. ఈ మ్యూజియానికి మౌర్య చక్రవర్తి అశోకుడి మనవడైన సమ్రాట్ సంప్రతి మహారాజ్ పేరు పెట్టారు. మ్యూజియంలో ప్రాచీన భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రదర్శించే 2వేల కన్నా ఎక్కువ అరుదైన కళాఖండాలు ఉన్నాయి. శతాబ్దాల నాటి రాతి, లోహ విగ్రహాలు, పురాతన రాతప్రతులు, నాణేలలను ఇక్కడ పొందుపర్చారు. సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి అత్యాధునిక ఆడియో-విజువల్ టెక్నాలజీని ఇక్కడ వినియోగించారు. వాటన్నిటినీ ప్రధాని మోదీ సందర్శించారు. అక్కడి జైన మతగురువులతో సంభాషించారు.

### 900 రోజుల్లోనే అంతా కంప్లీట్

వాస్తవానికి 2026 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ మైక్రాన్ సెమీకండక్టర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాజెక్ట్ వేగాన్ని గురించి హైలెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఈ సెమీకండక్టర్ ప్లాంట్ కోసం 2023 జూన్ లో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. సెప్టెంబర్ లో శంకుస్థాపన జరిగింది. 2026 ఫిబ్రవరి నాటికే వాణిజ్య ఉత్పత్తి ప్రారంభమైంది. వాస్తవానికి అభి వృద్ధి చెందిన దేశాల్లో కూడా ఇలా చేయడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. కానీ భారతదేశం ఈ అసాధ్యమైన పనిని కేవలం 900 రోజుల్లో పూర్తి చేసింది. ఉద్దేశాలు స్పష్టంగా ఉన్నప్పుడు, వేగవంతమైన జాతీయ అభివృద్ధి పట్ల అంకిత భావం ఉన్నప్పుడు, విధాన నిర్ణయాలు సహజంగానే ఊపందుకుంటాయి" అని ఆయన అన్నారు.

# బంగాల్ లో ఓటర్ల హక్కులకు ముప్పు

మొదటి పేజి తరువాయి

చేర్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. బిహార్, రాజస్థాన్, హరియాణా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

### బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదు!

పశ్చిమ మేదినిపుర్ జిల్లా చంద్రకోణాలో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడిన మమతా, ఒక్క రోజులోనే సుమారు 30 వేల కొత్త ఓటర్ల నమోదు ఫారాలు సమర్పించారని తెలిపారు. దీనిపై సమాచారం అందడంతో అభిషేక్ బెనర్జీ తన ప్రచారాన్ని మధ్యలో వదిలి ఈసీ కార్యాలయానికి వెళ్లాల్సి వచ్చిందని చెప్పారు. బీజేపీకి బంగాల్ ప్రజలపై గౌరవం లేదని, ఎన్నికల్లో గెలవడానికి ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందని మమతా విమర్శించారు. ూ×= ప్రక్రియ పేరుతో మహిళలు, మైనారిటీల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.

### నాన్ వెజ్ పై నిషేధం విధించే ప్రమాదం

"బీజేపీ, ఈసీ కలిసి ప్రజల పౌరసత్వం, రాజ్యాంగ హక్కులను లాక్కుంటున్నాయి. దీనికి వ్యతిరేకంగా మేము చివరి వరకు పోరాడుతాం" అని మమత స్పష్టం చేశారు. అలాగే, బీజేపీ అధికారంలోకి వస్తే బంగాల్ ప్రజల ఆహారపు అలవాట్లపై కూడా నియంత్రణలు విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రత్యేకంగా నాన్-వెజ్ ఆహారంపై నిషేధం విధించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చీ=జ అమలు చేయాలని చూస్తోందని, అయితే తమ ప్రభుత్వం ఉన్నంత కాలం బంగాల్ లో చీ=జకి అనుమతి ఇవ్వబోమని మమత తేల్చి చెప్పారు. డిటెన్షన్ క్యాంపుల ఏర్పాటుకు కూడా తాము వ్యతిరేకమని తెలిపారు. ఇంకా బ్యాంకురా, బిష్ణుపూర్, గర్బేటా ప్రాంతాల్లో జరిగిన సభల్లో మమతా బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షలాది నిజమైన ఓటర్ల పేర్లు తొలగించారని, అల్లర్లకు ప్రోత్సాహం ఇచ్చారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను అడ్డుకున్నారని ఆరోపించారు.

### బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందంటూ!

బీజేపీ ఒక బార్బరిక్ పార్టీ అని, బంగాలీ మాట్లాడే వలస కార్మికులను వేధిస్తోందని మమతా విమర్శించారు. బెంగాల్ యువత ప్రతిభ, సంస్కృతి, విజయాలపై బీజేపీకి అసూయ ఉందని వ్యాఖ్యానించారు. తనను కొనుగోలు చేయలేరనే కారణంతోనే బీజేపీ నాయకులు తనను ద్వేషిస్తున్నారని కూడా మమతా పేర్కొన్నారు. ఇక ఈ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థులెవరో పట్టించుకోకుండా, తానే అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థినిగా భావించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. మరోవైపు, బీజేపీ నకిలీ ఓటర్ల నమోదు చేసిందంటూ టీఎంసీ ఆరోపించిన నేపథ్యంలో విచారణ జరుపుతామని బంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. తన కార్యాలయంలోని సీసీటీవీ ఫుటేజీని సమీక్షిస్తానని హామీ ఇచ్చారు. ఓటర్ల జాబితాలో తొలిసారి ఓటు వేసేవారిని చేర్చడానికి లేదా ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి ఓటరును మార్చడానికి ఫారం 6 నింపుతారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ, బీజేపీ కొద్ది గంటల్లోనే సుమారు 30,000 ఫారం 6 లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయానికి సమర్పించిందని టీఎంసీ నాయకుడు అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. సోమవారం సీఈఓతో సమావేశమైన అనంతరం అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ, "సుప్రీంకోర్టు ఆదేశాలను స్పష్టంగా ఉల్లంఘిస్తూ, ఈరోజు ఆరు నుంచి ఏడు గంటల్లోనే సుమారు 30,000 ఫారం 6 లు సీఈఓ కార్యాలయానికి వచ్చాయని మాకు విశ్వసనీయ సమాచారం ఉంది" అని అన్నారు. సీఈఓ సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని, టీఎంసీ దీనిని చూస్తూ ఊరుకోదని ఆయన పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై స్పందిస్తూ, ఎన్నికల సంఘం ఫిర్యాదులను తీవ్రంగా పరిగణిస్తోందని, విచారణ జరుపుతామని మనోజ్ కుమార్ అగర్వాల్ అన్నారు. తప్పుడు సాకులతో ఓటర్ల జాబితాలో తమ పేర్లను చేర్చమని దరఖాస్తు చేసుకునేవారు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని కూడా హెచ్చరించారు.

# అట్టడుగు స్థానం నుంచి అగ్రస్థానానికి..
# అదరగొట్టిన పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాక జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధీనంలో ఉన్న ఈ శాఖ గత వైకాపా ప్రభుత్వ హయాంలో జాతీయ స్థాయిలో అట్టడు స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో అధికార మార్పిడి చోటుచేసుకున్న తర్వాత ఆ శాఖను పవన్ కళ్యాణ్ ఏరికోరి తీసుకున్నారు. కనీసం రెండేళ్లు పూర్తికాకముందే ఆ శాఖ జాతీయ స్థాయిలో సంచలనాలు సృష్టిస్తోంది. ఫలితంగా అట్టడుగు స్థానం నుంచి అగ్రస్థానానికి చేరుకుంది. పైగా, ఆ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకుగానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. ఈ వివరాలను పరిశీలిస్తే, రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో



విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ - జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులోభాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు. గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

# చమురు కావాలంటే రెండే దారులు..
# అమెరికా లేదా హర్మూజ్ వెళ్లి తెచ్చుకోండి..!

మొదటి పేజి తరువాయి

నాటో దేశాలను మరోసారి హెచ్చరించారు. ప్రస్తుతం నాటో కూటమి సహా పలు దేశాల ముందు రెండే దారులున్నాయి. ఒకటి అమెరికా నుంచి చమురు కొనడం లేదంటే హర్మూజ్ జలసంధి నుంచి చమురు నౌకలను సురక్షితంగా రప్పించుకోవడం అని ట్రంప్ సలహా ఇచ్చారు. నాలుగు వారాలకు పైగా కొనసాగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో బ్రిటన్ సహా పలు దేశాల్లో చమురు కొరత ఏర్పడింది. ఈ యుద్ధం తీవ్రంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. ఈ నేపథ్యంలో డొనాల్డ్ ట్రంప్ బ్రిటన్ సహా ప్రపంచ దేశాలకు కీలక సలహా ఇచ్చారు. 'హర్మూజ్ జలసంధి మూసివేత కారణంగానే బ్రిటన్‌తో పాటు మాతో సహకరించడానికి నిరాకరించిన దేశాలకు ముడి చమురు లభించడం లేదు. ఈ సందర్భంలో నేను మీకో సలహా ఇస్తున్నా. ఒకటి అమెరికా నుంచి ఆయిల్ కొనండి. మా దగ్గర చాలా చమురు ఉంది. రెండోది.. హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటేందుకు ధైర్యాన్ని ప్రదర్శించి చమురు తెచ్చుకోండి. మీకోసం మీరు పోరాడడం ఎలాగో ఇప్పుడైనా నేర్చుకోవడం మొదలెట్టండి. అమెరికా ఇక ఏమాత్రం మీకు సాయం చేయదు. మాకు మీరు సాయపడలేదుగా. ఇరాన్‌ను తప్పనిసరిగా నాశనం చేస్తాం. ఈ కష్టమైన పని పూర్తైంది. సో. మీరు వెళ్లి మీ చమురు తెచ్చుకోండి' అని ట్రుత్ సోషల్ మీడియా వేదికగా ట్రంప్ పోస్ట్ పెట్టారు.

### 100 అమెరికన్ డాలర్లకు

అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రపంచ దేశాలకు దాదాపు 20 శాతం చమురు సరఫరా అవుతుంది. అయితే.. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయేల్ దాడులకు ప్రతిచర్యగా ఇరాన్ ఈ మార్గాన్ని మూసేసింది. దాంతో, చమురు దిగుమతులు తగ్గిపోయాయి. ఫలితంగా యుద్ధానికి ముందు మార్కెట్లో 75 అమెరికన్ డాలర్లున్న బ్యారెల్ చమురు ధర ప్రస్తుతం వంద అమెరికన్ డాలర్లకు చేరింది. దాంతో.. హర్మూజ్ జలసంధిని తెరిచి



ఉంచేందుకు యుద్ధ నౌకలు పంపాలని మిత్ర దేశాలను ట్రంప్ అభ్యర్థించారు. కానీ, నాటో సహా ఎవరూ ముందుకు రాలేదు. తన మాటకు విలువ లేదని తెలిసిన ట్రంప్ నాటో దేశాలకు అమెరికా ఏ విధమైన సాయం చేయదని ప్రకటించారు. అంతేకాదు హర్మూజ్ జలసంధిని తెరవకుంటే ఖర్గ్ ద్వీపం, విద్యుత్ కేంద్రాలను పేల్చేస్తామని ఇరాన్‌ను హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం తగ్గేదేలే అంటూ క్షిపణి దాడులను కొనసాగిస్తోంది.

# వెంటాడిన డెడ్‌లైన్ భయం.. ఏకంగా 25 మంది మావోయిస్టులు సరెండర్

ఛత్తీస్‌గఢ్ దంతెవాడలో 25 మంది
మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయారు.
సెక్రటరీలు, ట్రెజరర్లు వంటి కీలక నేతలు
హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు.

ఛత్తీస్‌గఢ్ లో మావోయిస్టు ఉద్యమానికి దాదాపు ఎండ్ కార్డు పడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వ 'నియద్ నెల్లానార్' పథకం, పోలీసుల 'లోన్ వర్రాటు' ప్రచారంతో ప్రభావితమై, వివిధ మావోయిస్టు దళాలకు చెందిన మొత్తం 25 మంది కీలక సభ్యులు ఈ రోజు గంగులూరు పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయారు. దంతెవాడ జిల్లా ఎస్పీ గౌరవ్ రాయ్ అధికారుల సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. తుపాకీతోనే కాదు.. వ్యూహంతో గెలిచారు.. ఆపరేషన్ కగార్ డెడ్ లైన్ వేళ ఈ ఐపీఎస్‌పై జోరుగా చర్చ ఎందుకంటే?లొంగిపోయిన వారిలో




గంగులూరు ఏరియా కమిటీ, కిష్టారం ఏరియా కమిటీ, భైరమ్‌గఢ్ ఏరియా కమిటీలకు చెందిన ముఖ్యమైన సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ కార్యదర్శులు, ఒకరు సంయుక్త కార్యదర్శి, నలుగురు ట్రెజరర్లు, ఆరుగురు కార్యవర్గ సభ్యులు, 12 మంది సాధారణ సభ్యులు ఉన్నారు. అందులో కొందరిపై ప్రభుత్వం గతంలోనే భారీ రివార్డులు ప్రకటించింది. పీఎల్‌జీఏ కీలక సభ్యుడు మోతిరామ్ ఒయామ్ , కేఏఎంఎస్ అధ్యక్షురాలు సుక్మతి ఒయామ్ (ూబనిఏఫ్ఱ ూఋఐ), మిలీషియా కమాండర్ మడ్వి భీమా లొంగిపోయిన వారి జాబితాలో ఉన్నారు. మావోయిస్టు అగ్ర నాయకత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పద్ధతులు, స్థానిక గిరిజనులపై జరుగుతున్న వేధింపులు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై తాము జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించారు. వీరి లొంగుబాటును జిల్లా ఎస్పీ, సీఆర్పీఎఫ్ అధికారులు ధృవీకరించారు. సరెండర్ అయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం తక్షణ సహాయంగా రూ.25,000 నగదు, పునరావాస ప్యాకేజీని అందజేశారు. తుపాకీ పట్టిన యువత హింసను వీడి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సదువియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు. ఈ లొంగుబాటుతో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల పట్టు మరింత బలహీనపడిందని భద్రతా బలగాలు భావిస్తున్నాయి.

## ఉగాది విశ్వ విఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం అందుకున్న రామకృష్ణ






**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖ మరియు మనం పౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో పరాభవ నామ తెలుగు సంవత్సర ఉగాది పురస్కారాలు 2026 ప్రధానోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా,సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు డా.రామకృష్ణ ప్రముఖ తెలుగు సినిమా పాటల రచయిత టంగుటూరు.రాందాస్,విశ్రాంత ఐఏఎస్ లక్ష్మి కాంత రావు,విశ్రాంత జిల్లా జడ్జి యాలాద్రి, పద్మలతారెడ్డి చేతుల మీదుగా ఉగాది విశ్వ విఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం 2026 అందుకున్నారు. రామకృష్ణ విద్యారంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సాధించుకొని వివిధ రంగాల ప్రముఖుల చేత అభినందనలు అందుకున్నారు.అంతే కాకుండా సామాజిక సేవా రంగంలో రక్త దానం,మొక్కలునాటడం,పర్యావరణ పరిరక్షణ కృషికి పాటుపడుతున్నారు. విద్యా,సామాజిక సేవలకు గాను రామకృష్ణకు ఈ పురస్కారం అందిస్తున్నట్లు మనం పౌండెషన్ ఫౌండర్ మరియు చెర్మన్ డా.చక్రవర్తి తెలియజేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పరాభవ నామ తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని ఈ పురస్కారం నాకు అందించినందుకు తెలంగాణ ప్రభుత్వ భాషా సంస్కృతిక శాఖకు మరియు మనం పౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.పురస్కారం అందుకున్న రామకృష్ణను మండల విద్యాధికారి శంకర్,వివిధ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.

## ఎర్రవల్లి గ్రామంలో చలివేంద్రం పారంభం

సబ్ ఇన్స్పెక్టర్ దామోదర్




**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మంగళవారం రోజు డొనేషన్ సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై దామోదర్ పాల్గొనిగ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డితో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ప్రజల దాహర్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. డొనేషన్ సంస్థ గత సంవత్సరం నుండి ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరకులు ఆర్థిక సహాయ సహకారాలు చేస్తుందని డొనేషన్ సంస్థను అభినందించారు.ఈ కార్యక్రమంలో డొనేషన్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్.గణేష్,జనరల్ సెక్రటరీ సి.హెచ్.పందరి,ట్రెజరర్, మహమ్మద్ అజీజ్,డొనేషన్ సభ్యులు బిక్షపతి,సి.హెచ్.స్వామి,శ్రీశైలం, ఆంజనేయులు,నర్సింలు, వెంకటేష్,గోవర్ధన్ రెడ్డి ఎర్రవల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ం

## ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజలు తమను తాము ఎలా కాపాడుకోవాలి..

డెమో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..






**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గన్పూర్ రిజర్వాయర్ లో ఎన్‌డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు, నీట మునిగితే ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వరదలు వంటి విపత్తులు, ప్రజలు ఏదేని ప్రమాదం వల్ల నీటిలో మునగడం చిక్కుకుపోవడం వంటి ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో డెమో ప్రదర్శించారు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వంటి విపత్కర సమయాల్లో ఎలా రక్షించుకోవాలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో డెమో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే మనతో. పాటు ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చునని తెలిపారు. వరదల సమయంలో రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి స్విమ్మింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గతంలో మోరంచపల్లి వాగు ప్రవాహం కారణంగా ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో ఈ డెమో ద్వారా ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్‌డీఆర్ఎఫ్ కమాండెంట్ దామోదర సింగ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యుత్ ఎల్ఈడీ బల్బుల బహూకరణ అభినందనీయం

మొట్లపల్లి గ్రామాభివృద్ధికి ఎంతో దోహదం

సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి




**విజేత:మొగుళ్లపల్లి :** కనిపెంచి, కష్టపడి ఎంతో ప్రయోజకులను చేసిన అమ్మానాన్నల రుణం తీర్చుకోవడానికి వారి స్మారకార్థం వారి కుమారులు గ్రామాన్ని విద్యుత్ వెలుగులతో విరాజీమ్మేలా ఎల్ఈడీ బల్బులను బహుకరించారు. సమాజం ప్రస్తుతం హైటెక్ పోకడలతో ఒకరిని ఒకరు పట్టించుకోకపోవడం, ప్రేమానురాగాలు, ఆప్యాయతలను మరిచి..ఒకరిని ఒకరు మోసం చేసుకోవడం, తల్లిదండ్రులను విస్మరించి..అనాథాశ్రమాలకు పంపించడం లాంటి కొత్త కొత్త పుంతలతో..స్వార్థపు ప్రయోజనాలతో పరుగేడుతున్న ఈ సమాజంలో..కొంతమంది మాత్రం వారిని కనిపెంచిన అమ్మానాన్నల జ్ఞాపకార్థం పుట్టిన ఊరి కోసం ఎంతో కొంత సేవ చేయాలనే సదుద్దేశంతో గ్రామానికి విద్యుత్ ఎల్ఈడీ బల్బులను బహుకరించడం వారి గొప్పతనానికి నిదర్శనమని గ్రామస్తులు కొనియాడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన చిలుకూరి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రూ. 49,900 వేల విలువచేసే 16 విద్యుత్ ఎల్ఈడీ బల్బులు, చిలుకూరి వెంకట్రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు రూ. 18,600 వేల విలువచేసే 6 ఎల్ఈడీ బల్బులు, పిడిసిల్ల గ్రామానికి చెందిన ఎల్ఐసి క్లబ్ నెంబర్ శ్రీనివాస్ వాళ్ళ అమ్మ జ్ఞాపకార్థం రూ.18,600 వేల విలువచేసే 6 విద్యుత్ ఎల్ఈడీ బల్బులను బహుకరించి, ఆ గ్రామంలోని విద్యుత్ ఎల్ఈడీ బల్బుల వెలుగుల్లో వారి అమ్మానాన్నల చిరునవ్వులను వెతుక్కుంటున్నారని గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి అభినందించారు. కనిపెంచిన తల్లిదండ్రులను కనికరం లేకుండా అనాధ ఆశ్రమాలకు పంపించే ఈ రోజుల్లో ఇలాంటి గొప్ప మనసున్న మనసులు నేటి సమాజానికి మార్గదర్శం అవుతారని, వీరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుంటే అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు పరుగెడతాయని సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. వారు బహూకరించిన ఎల్ఈడీ బల్బులను సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి దగ్గరుండి బల్బులను విద్యుత్ సిబ్బందిచే అమర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆళ్ల ముత్యంరెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (హెచ్ 143) కి తిరుగులేదు, ఎవరు పోటీరారు

రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్.

నూతన నియోజకవర్గ తెంజు అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్.

టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ఎకగ్రీవ ఎన్నిక.







**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే (హెచ్ 143)కి తిరుగు లేదని ఏ యూనియన్ కూడా సాటి రాదని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ అన్నారు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైష్ణవి గార్డెన్ లో టీయూడబ్ల్యూజే (హెచ్ 143) ఇబ్రహీంపట్నం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్ లు హాజరయ్యారు. ముందుగా నూతన నియోజకవర్గ తెంజు అధ్యక్షుడిగా వరికుప్పల అశోక్ ను, టీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీగా మోలుగు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కూడా అప్పుడున్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ అప్పటి 10 జిల్లాలలో రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి టియుడబ్ల్యూజే జర్నలిస్టుల పాత్రని నెంబర్ వన్ స్థానం ఉందని, అప్పటి మొదటి ప్రభుత్వం కేసీఆర్ యొక్క ప్రభుత్వం ప్రభుత్వం పాలకులు కొద్దిసేపు పక్క పెడితే మన హక్కుగా మనం ఒక ట్రేడ్ యూనియన్ విధానంలో మనకు ఉన్నటువంటి పరిధిలో పోరాటం చేసి ఆ ప్రభుత్వం మీద స్నేహపూర్వకమైనటువంటి సంప్రదింపులు కావచ్చు లేదంటే తేడా వచ్చినప్పుడు కేసీఆర్ యొక్క ప్రభుత్వంలో కూడా తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులు ఉవ్వెత్తున ఉద్యమానికి రెడీ అవుతున్నమని చెప్పేసి ఒక ఆందోళన కార్యక్రమం తీసుకుంటే 24 గంటలలో హక్కుల సాధన కోసం మన యూనియన్ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించింది. మన యూనియన్ మొదటి నుంచి కూడా పోరాటం కొనసాగిస్తూ వచ్చింది. జర్నలిస్ట్ ల కుటుంబలకు నాణ్యమైన విద్యను, నాణ్యమైన వైద్యాన్ని పొందారు. ఈ విషయం ఇతర యూనియన్ వాళ్లు మననం చేసుకోవాలి అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రింట్ మీడియాలో కూడా కేటగిరి వయసుగా బిగ్ పేపర్స్ లేదంటే మీడియం స్మాల్ అని విభజన చేసి సర్కులేషన్ ను బట్టి దాని యొక్క విధానాన్ని విధివిధానాలు పర్ఫెక్ట్ గా అప్పుడున్నటువంటి అక్రిడేషన్ కమిటీ చైర్మన్ అల్లం నారాయణ కృషి చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వాళ్ళ యొక్క పత్రికలకు, వారి యొక్క ఛానల్ లకు రేటింగ్ పెంచుకుంటున్నారు. రాజ్యాంగబద్ధమైనటువంటి హోదాలో బాధ్యత కలిగినటువంటి ఒక నాయకుడు ఒక యూనియన్ నాయకులను చెప్పుకుంటూ తన యూనియన్ నాయకులను పక్కన కూర్చోబెట్టుకుని మీరు స్వప్రయోజనాలకు ఇచ్చేటువంటి ప్రాధాన్యత జర్నలిస్టు నాయకునిగా మీడియాకు చైర్మన్ గా ఈ ప్రభుత్వంలో కీలకమైనటువంటి ఒక క్యాబినెట్ హోదాలో ఉన్నటువంటి నాయకుడిగా మీరు ఏం చేశారో చెప్పండి అన్నారు. అల్లం నారాయణ టియుడబ్ల్యూ యూనియన్ జర్నలిస్టులకు ప్రాధాన్యత వచ్చిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇవ్వాల్సిందె అని ప్రభుత్వానికి చెప్తే మొట్టమొదటి ప్రభుత్వం 100 కోట్ల రూపాయల బడ్జెట్ ప్రకటన చేసి 42 కోట్ల రూపాయల నిధులను విడుదల చరిత్ర ఈ యూనియన్ ఇది అన్నారు. 250 జీఓకు వ్యతిరేకంగా డిసెంబర్ 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చి వేలాది మంది జర్నలిస్టులు రోడ్డు మీదకు వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో కలెక్టర్లకు మెమొరండం ఇస్తే తప్పని పరిస్థితులలో దిగి వచ్చినటువంటి ప్రభుత్వము ఐ.ఎన్.పి.ఆర్ ఏదైతే అధికారులు సమాచార శాఖ మంత్రి యొక్క ఆదేశానుసారం దిగివచ్చి ఆ జీవోను మళ్లి మార్పులు చేశారో అందరికీ తెలుసు అన్నారు. టీయూడబ్ల్యూజే (హెచ్ 143) కు తిరుగులేదు, మాకు పోటీ ఎవరూ లేరు, వాళ్ళు మాతో పాటు ఎవడు సాటి రాడు. మెజారిటీ జర్నలిస్టులు ఇబ్రహీంపట్నంలో మన యూనియన్ సభ్యులుగా ఉన్నారు. జర్నలిస్ట్ లకు ఏ ఆపద వచ్చిన అర్ధరాత్రి రెండు గంటలకు సమాచారం అందించిన ఎక్కడ ఆపద ఉన్నది అంటే అక్కడ వాలిపోయేటువంటి నాయకులుగా అందరిలో అందరి సంక్షేమం కోసం మన భవిష్యత్తు కోసం పనిచేయడానికి త్యాగంతో కూడుకున్నటువంటి వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే వాళ్లకు మాత్రం మన దగ్గర అవకాశం ఉంటుంది అలాంటి ఆలోచనలు వున్నది ఇప్పుడు కూడా ఎవరైనా కూడా వెళ్ళిపోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, జిల్లా సంముక్త కార్యదర్శి పల్లె వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు రాఘవేంద్ర చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దెంది హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్, చెరుకూరి రాజు, సీనియర్ జర్నలిస్టులు ఆర్ కే.యాదవ్, హనుమంతు సుదర్శన్, సురమోని బాబు, చెరుకూరి మల్లేష్, సంతోష్, సురేష్, వెంకటేష్, రాజు, భూ చక్రం గౌడ్, గోవర్ధన్, మహేష్ చారీ, విజేయ్, గిరి, నరేందర్ రెడ్డి, నరేందర్, కిషన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి గ్రామ అభివృద్ధికి సర్పంచ్ మంద సుధాకర్ చేస్తున్న సేవలు అభినందనీయం

డీఎల్పీఓ మల్లికార్జున్ రెడ్డి

మెట్ పల్లి గ్రామంలో పంచాయతీరాజ్ ం

అధికారులకు ఘన సన్మానం

శాలువాలతో ఘనంగా సత్కరిస్తున్న

సర్పంచ్ మంద సుధాకర్



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని మెట్ పల్లి గ్రామంలో మంగళవారం పంచాయతీరాజ్ అధికారులను స్థానిక సర్పంచ్ మంద సుధాకర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి, ఎంపీ ఓ సుభాష్ చంద్రబోస్ లు మంగళవారం మెట్ పల్లి గ్రామ పంచాయతీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామంలో రోజువారి యజ్ఞంలా వాడవాడల్లో పేరుకుపోయిన చెత్తాచెదారని నిరంతరం డంపింగ్ యార్డుకు తరలించడం, గ్రామంలో చేతి పంపులను రిపేర్ చేయించి..పైప్ లైన్ మరమ్మత్తులను చేపట్టి..వేసవిలో గ్రామ ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టడం, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు మట్టి, నీటిని శుభ్రం చేయించడం, గ్రామంలో ఎల్ఈడి లైట్లను ఏర్పాటు చేసి..విద్యుత్ కాంతులతో గ్రామాన్ని సుందరీకరణ చేయడం లాంటి పనులతో సర్పంచ్ గ్రామ ప్రజల మనస్సును గెలుచుకుంటున్నారని, ఆయన సేవలను పంచాయతీరాజ్ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉయ్యాల శిరీష పాల్గొన్నారు.

## అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం





కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయపాల్

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్దమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్ముల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

**కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై పదవీ భాద్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియోట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆహ్వానించిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఏప్రిల్ నెల 5వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10:30 కు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధుల మరియు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం నాడు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వానించారు. ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యా దవ్ తెలిపినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక గూడెం సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం చిలకల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణతో ఆనందం ఎస్టిపిఏటి శుభాకాంక్షలు





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** అంకిత భావంతో, బోధనను భాద్యతగా దశాబ్దాల పాటు విద్యాసేవ చేసి సోమవారం ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం శుభాకాంక్షలు తెలిపింది. సిరిపురం ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు యంఏసుపాదం, చింతకాని ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పొత్తూరి సీతారామరావు, వెలుగుమట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏజిప్రమీల ఉద్యోగ విరమణ కార్యక్రమాలు ఆయాపాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లో వేడుకగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, జిల్లా కార్యదర్శులు బెల్లంరాధాకృష్ణ, కనపర్తి నాగప్రసాద్, సీనియర్ కార్యకర్త చీదిరాల వెంకటేశ్వరరావు లు ఆయా పాఠశాలల్లో జరిగిన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలలో పాల్గొని డైరి బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు. సిరిపురం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ రావు, చింతకాని పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు బివిశర్మ , వెలుగుమట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు యం ఉదయలక్ష్మి అధ్యక్షతన ఉద్యోగ విరమణ సన్మానోత్సవాలు ఘనంగా జరిగాయి. నూతన పెన్షనర్లకు కావలసిన సేవలు తాము అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తన ప్రసంగంలో హామీ ఇచ్చారు.

# కొండాపురం, ముచ్చింపుల గ్రామాల్లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**విజేత నల్లబెల్లి :** మండలం కొండాపురం మరియు ముచ్చింపుల గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఈ పనులకు నిధులు మంజూరు చేయగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పనులను ప్రారంభించారు. కొండాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి మాలోతు మోహన్, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, జిల్లా మునీందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్, నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండ నారాయణ, ఉప సర్పంచ్ వెంకన్న హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు పోగుల కుమారస్వామి, రమణ, సదయ్య, రాజు, కల్తీ సాంబయ్య, కొమ్మారెడ్డి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ముచ్చింపుల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, గ్రామ సర్పంచ్ ఇస్తారు శేఖర్, మండల కార్యదర్శులు జిల్లా మునీందర్, జెట్టి రామూర్తి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్ పాల్గొన్నారు. నందిగామ సర్పంచ్ భాస్కర్, నాయకులు జంగిలి మోహన్, వెంగళదాసు రమేష్, పోగుల కుమారస్వామి, వైనాల పవన్ హాజరయ్యారు. గ్రామ అధ్యక్షులు ఇంద్రసేన శ్రీకాంత్, కక్కెర్ల సమ్మయ్య, సాంబయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ధర్నాపై మండల కాంగ్రెస్ విమర్శలు రైతులను మోసం చేశారని ఆరోపణలు



**విజేత నల్లబెల్లి :** మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించిన ధర్నాను తీవ్రంగా విమర్శించారు. రంగయ్య చెరువు రిజర్వాయర్ ప్రాజెక్టును టీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసి రైతులను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టు పూర్తైతే నల్లబెల్లి, దుగ్గొండి, నర్సంపేట ప్రాంత రైతులకు సాగునీరు అందేదని తెలిపారు. గ్రామాలు మునిగిపోతాయని అపోహలు కల్పించి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. ఒక్క పంట కాలువ కూడా పూర్తి చేయకపోవడం వల్ల వందల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. గతంలో కాలువ పుటిక తీయించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని పేర్కొన్నారు. అధికారంలో లేకపోయిన తర్వాత రైతులపై కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు.రైతులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పాల్గొన్నారు.మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతి రావు, మాలోత్ చరణ్ సింగ్ హాజరయ్యారు.మండల కార్యదర్శి జెట్టి రామూర్తి, ఉపాధ్యక్షుడు కొంరరెడ్డి పాల్గొన్నారు.ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోగుల బాహు సింగ్, సర్పంచ్‌లు భాస్కర్, అనిత, శ్రీనివాస్ హాజరయ్యారు.గ్రామ అధ్యక్షులు జంగిలి మోహన్, వెంగళదాసు, రమేష్ పాల్గొన్నారు.ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం







**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రమంలో మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ)లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొగులయ్య, ఎస్ఐ (1987) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. నారాయణఖేడ్, సంగారెడ్డి, జోగిపేట, వంటి పోలీసు స్టేషన్‌లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. సయ్యద్ ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ)-- (1983) సంవత్సరంలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరి, కమాండెంట్ రైటర్ గా, డిఎస్పీ రైటర్ గా, ఆర్.ఐ రైటర్ గా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులను నిర్వహిస్తూ తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో నిర్వర్తించారని తెలిపారు. సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా, ఉన్నతాదికారుల నుండి రివార్డ్ లను అందుకుంటూ, అంచెలంచెలుగా పదోన్నతులు పొంది ఆర్మ్డ్ సబ్-ఇన్స్పెక్టర్ హోదాకు చేరడం వారి ప్రతిభకు నిదర్శనం అన్నారు. శ్రీనివాస్ రెడ్డి (పీసీ)-- (1993) సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సాధారణ విధులు, రైల్ వే లో సైతం సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని పేర్కొన్నారు. మొగులయ్య (ఎస్ఐ), ఖదీరుద్దీన్ (ఆర్ఎస్ఐ), శ్రీనివాస్ రెడ్డి (పీసీ) లు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్ని రకాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రిటైర్మెంట్ అనంతరం వారికి ఆయురారోగ్యాలు కలిగి, కుటుంబ సభ్యులతో ఆనందంగా మిగిలిన జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, పోలీసు శాఖ తరపున వారికి మరియు వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఎఆర్ డియస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్ఐ లు రాజశేఖర్, డానియెల్, సురేష్ మరియు రిటైర్డ్ అవుతున్న అధికారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ఘనంగా నిర్వహణ

## భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశ లక్షణం






**విజేత చొప్పదండి :** చొప్పదండిమండలంలోనిజడ్పీహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంటే ఒకే భారతదేశం ఉత్తమమైన దేశమని భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశం యొక్క లక్షణమని పలువురు ఉపాధ్యాయులు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 140 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 2015 ఆగస్టు 31 నుండి ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. దీనిలో భాగంగా హర్యానా రాష్ట్రానికి, తెలంగాణ రాష్ట్రానికి మధ్య లింకు చేస్తూ హర్యానా రాష్ట్రం యొక్క సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, వేష భాషలు, జీవనవిధానం తెలంగాణ రాష్ట్రప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా, తెలంగాణ రాష్ట్రం యొక్క సాంస్కృతి సాంప్రదాయాలు, వేష భాషలు, జీవన విధానం రాష్ట్ర ప్రజలు, విద్యార్థులు తెలుసుకునే విధంగా, ఒక రాష్ట్రం యొక్క జీవన విధానం ఇంకొక రాష్ట్రం అవగాహన చేసుకుని భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని తెలియజేయడం కొరకు ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య ఒక రాష్ట్రానికి ఇంకొక రాష్ట్రానికి మధ్య లింకు చేస్తూ ఆయా రాష్ట్రాల విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను, వేష భాషలు, జీవన విధానం తెలుసుకొని భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచించే విధంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు, ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ ప్రోగ్రాం కన్వీనర్ ఉమాదేవి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి, మాధవరావు శారద, బండపల్లి మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్, సి ఆర్ పి సురేందర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవరపల్లి మండలం లో ముగిసిన ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం





**విజేత దేవరపల్లి :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం మండల బిజెపి అధ్యక్షులు కోలా రామకృష్ణ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 దేవరపల్లి మండలం, దుద్దుకూరు గ్రామంలో సాయిబాబా గుడి ఫంక్షన్ హాల్ నందు 30-03-2026 సోమవారం సాయంత్రం 4:00 గంటల నుండి 31-03-2026 మంగళవారం సాయంత్రం 5:00 గంటల వరకు శిక్షణా తరగతులు విజయవంతంగా నిర్వహించారుఈ ప్రశిక్షణ కార్యక్రమంలో బిజెపి చరిత్ర, సైదాంతిక పునాది, కార్య పద్ధతి కార్య విస్తరణ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలు, భవిష్యత్ కార్యచరణ, మొదలైన అంశాలపై పార్టీ కేడరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా దేశభక్తి, సాంస్కృతిక, జాతీయ బావ జాలమును పెంపొందించే విధంగా క్రమశిక్షణతో ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను నాయకులను కోరడం జరిగింది. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో.ఇంచార్జ్ మైలు వాసు, ఎస్సీ మోర్చా గోదావరి జోన్ ఇంచార్జ్ దున్న సుమనబాబు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఓరుగంటి వెంకటపతిరాజు , కార్యక్రమం 3 మ్యాన్ కమిటీ సభ్యులు అల్లంకి సత్యనారాయణ , నిమ్మగడ్డ శ్రీనివాస్, సునాయిల వెంకటేష్, బిజెపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రవీంద్ర కాకర్ల రామారావు , గుత్తికొండ శ్రీనివాస్ , గెడ రమేష్ , 8 కాలాంశాలకు 8 వక్తలు, మండల కమిటీ సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు, క్రియాశీల సభ్యులు, జిల్లాస్థాయి,రాష్ట్రస్థాయి నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# షంషీర్ నగర్‌లో ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం





**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో షంషీర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ పి. సుచరిత ప్రారంభించగా, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ పర్యవేక్షించారు. శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఆర్. ప్రియదర్శిని, పీడియాట్రిషన్ డాక్టర్ పి. విక్రమ్, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ రాజు యాదవ్, కంటి వైద్యురాలు డాక్టర్ రాశినీ, జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ వాసుదేవరెడ్డి, డెంటల్ వైద్యుడు డాక్టర్ సాబిర్ తదితరులు పాల్గొని రోగులను పరీక్షించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ నివారణ సాధ్యమని తెలిపారు. అలాగే బీపీ, షుగర్ వంటి అసంక్రమణ వ్యాధుల నివారణకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు పరిశుభ్రత పాటించడంతో పాటు గ్రామపంచాయతీ సహకారంతో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జీవనశైలి మార్పులతో వచ్చే వ్యాధులను దూరం చేసుకోవడానికి యోగా, వ్యాయామం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా
# కొవ్వూరి సంగమేశ్వర్ నియామకం



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా కోవూరు సంగమేశ్వర్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వూరు సంగమేశ్వర మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి అవకాశం రావడం తాను అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. రాష్ట్రంలో బిజెపి మరింత బలోపేతంగా చేయడానికి కృషి చేస్తానని, తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర బిజెపి పార్టీ పెద్దలు ఎంపీ రఘునందన్ రావు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కరీంనగర్ ఏఆర్ ఏసీపీగా
# బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్



**విజేత,కరీంనగర్ టౌన్ :** కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ప్రతాప్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి బదిలీపై వచ్చిన ఆయన, కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## తెలంగాణ చికెన్ షాప్స్
# ఓనర్స్ అసోసియేషన్ బంద్ కు పిలుపు



**విజేత,కరీంనగర్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ బంద్ పిలుపును ప్రకటించింది. పౌల్ట్రీ కంపెనీలు సరైన లాభ మార్జిన్ ఇవ్వకపోవడం వల్ల చికెన్ వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. లాభాలు లేకుండా వ్యాపారం కొనసాగించడం కష్టమైపోయింది.ఈ అన్యాయానికి వ్యతిరేకంగా నేటి నుంచి, చికెన్ షాపు యజమానులు తమ లాభ మార్జిన్‌ను తగ్గించిన స్థాయిని సవరించే వరకు బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ నవాబ్ వైస్ ప్రెసిడెంట్ యూసుఫ్. డీలర్ కాజా భాయ్. అబ్దుల్ రెహమాన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ సమస్యలను పత్రికకు . మీడియాకు.తెలియజేసి, పౌల్ట్రీ కంపెనీల దృష్టికి తీసుకువచ్చారు.

# మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ




**విజేత నల్లబెల్లి :** నల్లబెల్లి మండలంలోని రేషన్ లబ్దిదారులకు ఈసారి మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి అందించనున్నట్లు నల్లబెల్లి తహసీల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి మండలంలోని 35 చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి నెల బియ్యం విడివిడిగా పంపిణీ చేస్తుంటారు. అయితే ఈసారి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి ఏప్రిల్ నెలలోనే అందించనున్నారు. ఇప్పటికే బియ్యం నిల్వలను చౌక ధరల దుకాణాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ జరుగుతుండగా, మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వనున్న నేపథ్యంలో ఏప్రిల్ నెలాఖరు వరకు రేషన్ దుకాణాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ప్రకృతి విపత్తులు ఎప్పుడు వచ్చినా ప్రజల ప్రాణాలను రక్షించడం అత్యంత ముఖ్యము..

ఎమ్మెల్యే జీఎస్సార్...





**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజక వర్గంలోని గణపురం మండలం కేంద్రంలోని గణప సముద్రం చెరువులో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు ఎన్ డి ఆర్ ఎఫ్ నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రకృతి విపత్తులు ఎప్పుడు వచ్చినా ప్రజల ప్రాణాలను రక్షించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఇటువంటి మాక్ ఎక్సర్సైజ్‌ల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి,రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి అనే విషయాలపై అధికారులకు మరియు స్థానిక ప్రజలకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ప్రదర్శించిన రక్షణ చర్యలు అభినందనీయమని,ప్రమాద సమయంలో సమయోచితంగా స్పందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.గ్రామస్థులు కూడా అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయంలో అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విపత్తుల నివారణ మరియు రక్షణ చర్యలలో ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు,ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి , ఎంపీడీఓ భాస్కర్ , స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# 20 కోట్ల విలువైన హైడ్రోపోనిక్

బ్యాంకాక్ నుంచి వస్తున్న ప్రయాణికుడి నుంచి హైడ్రోపోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు సీజ్




**విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ ను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. రూ.20 కోట్ల విలువైన హైడ్రోపోనిక్ గంజాయిని పట్టుకున్నారు.బ్యాంకాక్ నుంచి వస్తున్న ప్రయాణికుడి నుంచి హైడ్రోపోనిక్ గంజాయిని కస్టమ్స్ అధికారులు సీజ్ చేసి ఈగల్ టీమ్ కు సమాచారం ఇచ్చారు. బ్యాంకాక్ నుంచి శంషాబాద్ విమానాశ్రయంలో దిగిన ఓ ప్రయాణికుడి వద్ద చెక్ చేయగా భారీ మొత్తంలో గంజాయి బయటపడింది. ప్రస్తుతం అతడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఎవరెవరికి సరఫరా చేస్తున్నారని అనే దానిపై దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

# నల్లబెల్లి సీతారామాలయంలో హనుమాన్ దీక్షలకు భక్తుల సందడి కిక్కిరిసిన ఆలయం



**విజేత నల్లబెల్లి :** మండల కేంద్రం నల్లబెల్లిలోని సీతారామాలయం ఈరోజు హనుమాన్ భక్తుల రాకతో కళకళలాడింది. 41 రోజుల హనుమాన్ మండల దీక్ష రేపటితో ముగియనున్న నేపథ్యంలో, మంగళవారం సందర్భంగా భక్తులు భారీగా ఆలయాన్ని ఆశ్రయించారు. హనుమంతుడికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో ఉదయం నుంచే భక్తుల రద్దీ పెరిగి ఆలయ ప్రాంగణం పూర్తిగా నిండిపోయింది. నల్లబెల్లి, దుగ్గొండి, ములుగు, నర్సంపేట ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గురుస్వామి ఆసం శేషు కుమార్ ఆధ్వర్యంలో వచ్చిన స్వాములకు ఆలయ ప్రధాన అర్చకుడు కొండ కృష్ణ స్వామి వేద మంత్రోచ్ఛారణల మధ్య హనుమాన్ మాలధారణ కార్యక్రమం నిర్వహించారు.మాలధారణ కోసం వచ్చిన భక్తుల సంఖ్య అధికంగా ఉండడంతో ఆలయ పరిసరాలు భక్తిజన సమూహంతో నిండిపోయాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడంతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా ఆలయం పుణ్యక్షేత్రాన్ని తలపిస్తూ ప్రత్యేక కాంతిని సంతరించుకుంది.

# అభివృద్ధి,సంక్షేమం పి4తో సాధ్యం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కూడా పి4 విధానం లో సాధించవచ్చని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే విడిది కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, పి4 కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు, స్వీకరించి,పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు చేశారు. పి4 విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందించిన పి-4 విధానంలో పేద కుటుం బాలను దత్తత తీసుకొని, వారిని అభివృద్ధి చేసే విధంగా, ఆర్థికంగా వెసులుబాటు ఉన్న ప్రతి ఒక్కరు ప్రయత్నించాల న్నారు. పి 4తో పట్టణంలో బృహత్తర అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టగలిగామన్నారు. ఈతకొలను,ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా కేంద్రం తదితర అభివృద్ధి పనులను ప్రజల భాగస్వామ్యంతో సాధించామన్నారు. రెండవ పంపుల చెరువును అమృత పథకం2లో పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలకు మేలు చేయాలనే తపన తో పనిచేస్తున్నామన్నారు. మీడియాలో ప్రచారం కంటే ప్రజల మనసుల్లో స్థానం పొందడం రాజకీయ నాయకులకు ముఖ్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. అందరూ కలిస్తే ఘన విజయాలు సాధించవచ్చని శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మవారి జాతరతో నిరూపించామన్నా రు. తాను వ్యక్తిగతంగా చేయగలిగినంత సహకారం ప్రజలకు అందిస్తున్నానని అన్నారు. అవకాశం ఉన్న వారందరూ భాగస్వాములు కావాలన్నారు. పి 4 పథకం తో పుణ్యం,పురుషార్థం, అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. తాను వ్యక్తిగతంగా 16 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నానని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో కొందరు ప్రముఖులు పి4లో భాగస్తులయ్యారు. ఒకొక్కరు ఐదు కుటుంబాల చొప్పున దత్తత తీసుకున్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా ఇన్ఛార్జి నరిసే సోమేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, టిడిపి జిల్లా నాయకులువాడపల్లి సుబ్బరాజు ఒకొక్కరూ 5 కుటుంబాల చొప్పున20 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆర్థిక సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ బంగారు కుటుంబ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలనుకునే వారు పురపాలక, మండల అధికారులను సంప్రదించ వచ్చని ఎమ్మెల్యే తెలియజేశా రు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి, సంక్షేమం సాధించ డానికి అంకితభావంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జునరావు, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పెంటపాడు ఎస్ఐ స్వామి,బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, చేపల రమేష్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, పుల్లా బాబి, తోట రాజా,రుద్రా రమేష్, ఆకాశపు స్వామి, దువ్వ శ్రీను, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు, గొర్రెల శ్రీధర్,పసల కొండ, పాలూరి వెంకటేశ్వరరావు, పసుమర్తి రామ లక్ష్మణ్, పట్నాల రాంపండు, నరిసే సోమేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య,నల్లగంచి రాంబాబు, గట్టం నాని, మద్దిపాటి ధర్మేంద్ర, వట్టికూటి అబ్బు, బూరుగుపల్లి వెంగళరావు, మలపాక చిట్టి, పిడుగు రామ్మోహన్ బ్రదర్, కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధికారులు వ్యాపార వ్యక్తులు పాల్గొన్నారు.





# అమరావతిపై జగన్‌దే నిబద్ధత

వడ్డి రఘురామ్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** అమరావతి రాజధాని విషయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్న నిబద్ధత మరెవరికీ లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలోనే జగన్మోహన్ రెడ్డి అమరావతిలో ఇల్లు నిర్మిం చుకున్నారని, కానీ చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఇల్లు కడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సింగపూర్ అంటూ గ్రాఫిక్స్ చూపించి రైతులను మోసం చేశారని, పరిపాలన వికేంద్రీ కరణ కోసం మూడు రాజధాను ల ప్రతిపాదన చేస్తే అనవసరం గా గొడవలు సృష్టించారని మండిపడ్డారు. రాజధాని ఏర్పా టుకు తమ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేస్తూనే, 2028 నాటికి రాజధాని పూర్తి చేస్తానన్న చంద్రబాబు హామీ ఏ మేరకు నెరవేరుతుందో చూడాలన్నారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతులకు చంద్రబాబు చేసిన న్యాయం ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించిన బలుసులమ్మ అమ్మవారి జాతర విరాళాలు, ఖర్చుల వివరాలను బహిరం గపర్చి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని రఘురామ్ నాయుడు కోరారు. సమావేశం లో పార్టీ మాజీ అధ్యక్షుడు గుండుమోగుల నాగు, వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొడితే సహించం

వైసిపి నేతలకు ఎమ్మెల్యే బొలిశెట్టి హెచ్చరిక



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి, రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దురదృష్టకరమని, ఇలాంటి పెడ ధోరణులను సహించమ బోని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ వైసీపీ నేతలను హెచ్చరించారు. ఉండి నియోజకవర్గం ఆకివీడు రామాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా ఆకివీడు రామాల యంలో జరిగింది దుర్మార్గమైన సంఘటన అని పేర్కొన్నారు. శ్రీరాముడికి దండలు వేయడా నికి వెళ్ళిన శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు, పలు వురు జనసైనికులపై కొందరు ఉన్మాదులు దాడులు చేయ టాన్ని బొలిశెట్టి తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో ఆంధ్ర రాష్ట్రంలో ఒక రామాల యంలో రాముడికి పూజలు నిర్వహించడానికి తమ అనుమతి తీసుకోవాలని ఒక వర్గం వారు అనటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంద న్నారు. హిందూ ధర్మం ఏ పరిస్థితిలో ఉందో ఆలోచించాల న్నారు. భారతీయ సంస్కృతి లో అన్ని మతాలకు సమాన గౌరవం ఉందన్నారు. సమాజంలో స్నేహపూర్వక వాతావరణం చెడగొట్టే విధంగా వైసీపీ నేతలు ప్రవర్తించడం దారుణమని విమర్శించారు. జన సైనికులకు తమ పూర్తిగా అండగా ఉంటామని తెలియ జేశారు.ఈ దాడులకు తెగబడి న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని చెప్పారు. దళితు లను, యువకులను తప్పుదోవ పట్టించే విధంగా ఎవరూ ప్రవర్తించవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో ఈతకోట తాతాజీ, బలుసు లక్ష్మణరావు,పుల్లా బాబి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, పసల కొండ,రామ్ లక్ష్మణ్, పై బోయిన వెంకటరామయ్య, బేతిన గిరిధర్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, గట్టెం నాని, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన పెద్దింటి నవీన్ కుమార్ శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా పెద్దింటి అమ్మాయి నవీన్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పెద్దింటి నవీన్ కుమార్ ను వారి నివాసంలో కలిసి పూలమాలవేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం పెద్దింటి నవీన్ కుమార్ విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో వచ్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పెద్దింటి నవీన్ కుమార్ ను సన్మానించిన వారిలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్ ముదిరాజ్, వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సదానంద రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ రాఘవేందర్, మీడియా ఇంచార్జ్ మోహన్ రెడ్డి, గన్నారం శ్రీనివాస్, గిరిమోని శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, జంగయ్య, చాకలి పాండు, శ్రీశైలం, సత్యనారాయణ, సుభాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# వెలుగులోకి నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ దందా.. రూ.22 లక్షల సామాగ్రి సీజ్

4,032 కిలోల సిద్ధం చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్, 6,000 కిలోల నాణ్యత లేని వెల్లుల్లి, 210 కిలోల అల్లం, మరియు 5 గ్రైండింగ్ యంత్రాలు సీజ్





**విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి కాటేదాన్ పారిశ్రామిక వాడలో ప్రాంతంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రం గుట్టును పోలీసులు రట్టు చేశారు.కమిషనర్ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్ బృందాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడిలో భారీ ఎత్తున కలుషిత ఆహార పదార్థాలను సీజ్ చేసి, నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు.

**కలుషిత అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై దాడి**

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ ఐడీఏలో గల 'రాఖా= ఫుడ్ ప్రొడక్ట్స్' పై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ తనిఖీల్లో అబిడ్స్‌కు చెందిన హసన్ అలీ రూపానీ (55) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఎటువంటి ఆహార భద్రతా ప్రమాణాల సర్టిఫికేట్ (ఫీూూా×) లేకుండా, కేవలం లాభాపేక్షతో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నాణ్యత లేని అల్లం, వెల్లుల్లి తొక్కలతో పాటు ఎసిటిక్ యాసిడ్, గ్జాంతమ్ గమ్ పౌడర్ వంటి ప్రమాదకర రసాయనాలను కలిపి ఈ పేస్ట్‌ను సిద్ధం చేస్తున్నట్లు తేలింది.ఈ కేంద్రం నుండి సుమారు రూ. 22 లక్షల విలువైన సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 4,032 కిలోల సిద్ధం చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్, 6,000 కిలోల నాణ్యత లేని వెల్లుల్లి, 210 కిలోల అల్లం, మరియు 5 గ్రైండింగ్ యంత్రాలు ఉన్నాయి. నిందితుడు ఈ కలుషిత పేస్ట్‌ను హోల్‌సేల్ కిరాణా దుకాణాలకు, క్యాటరింగ్ సర్వీసులకు సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు. ప్రస్తుతం నిందితుడిని తదుపరి చర్యల నిమిత్తం మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు అప్పగించారు

# క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలకు రిజర్వేషన్లు రద్దు తీర్పు రాజ్యాంగ విరుద్ధం: పరికి కోర్నేలు




**విజేత నల్లబెల్లి :** క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీలకు ఎస్సీ, ఎస్టీ చట్టాలతో పాటు ప్రభుత్వ రిజర్వేషన్లు వర్తించవని ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దళిత హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్ పరికి కోర్నేలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ స్ఫూర్తిని ఈ తీర్పు దెబ్బతీస్తుందని, అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణిని ఇది ప్రతిబింబిస్తోందని విమర్శించారు. హిందూ మతంలో కుల వివక్ష కారణంగా దళితులు శతాబ్దాలుగా అణచివేతకు గురవడంతోనే వారు ఇతర మతాలను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.అన్ని మతాల్లోనూ అగ్రస్థానాల్లో ఉన్నవారే మతాన్ని నడిపిస్తూ, పేదలను ఏకీకృతం కాకుండా విభజిస్తున్నారని ఆరోపించారు. క్రైస్తవ మతంలో కూడా ఎస్సీలు నిర్ణయాత్మక స్థానాల్లో లేరని, ముఖ్య స్థానాల్లో అగ్రవర్ణాలవారే ఉన్నారని పేర్కొన్నారు.ఇతర వర్గాలకు రిజర్వేషన్లు వర్తిస్తుండగా, ఎస్సీలకు మాత్రం మతం పేరుతో హక్కులు నిరాకరించడం అన్యాయమన్నారు. తరతరాలుగా అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగుతూ ఎస్సీలపై వివక్ష కొనసాగుతోందని అన్నారు.ఈ తీర్పు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25లకు విరుద్ధమని పేర్కొంటూ, మత స్వేచ్ఛ, సమానత్వాన్ని ప్రభుత్వాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్సీలంతా ఒకే వేదికపైకి వచ్చి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మకంటి అనిల్, గూడెపు భాస్కర్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కడియాల క్రాంతి కుమార్, మామిండ్ల చిన్న ఐలయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కిన చికెన్ ధరలు తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు

బందుకు పిలుపు





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు ఏ.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .

## వ్యాయామ ఉపాధ్యాయుడు
# మోహన్ సేవలు అమోఘం

జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్



**విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** ఎడపల్లి పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ మోహన్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ మోహన్ విద్యారంగానికి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ గా నాలుగు సంవత్సరాలు చేసిన సేవలు, ఎంతో మంది విద్యార్థులను క్రీడలలో రాష్ట్ర, జాతీయ స్థాయి కి తీసుకెళ్లడాన్ని అభినందించారు. బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ మోహన్ బిసిటియు సంఘానికి దాదాపు 15 సంవత్సరాలుగా జిల్లా అసోసియేటడ్ అధ్యక్షులు గా పనిచేయడమే కాకుండా సంఘ అభివృద్ధి కి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, బిసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, కార్యనిర్వాహక అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, సలహాదారులు రమణ స్వామి, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపట్నం పి ఎస్ ను
# ఆకస్మిక తనిఖీ చేసిన డి.సి.పి



**విజేత గోపాలపట్నం::** గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ను డి.సి.పి మేరీ ప్రశాంతి మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేపట్టారు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు,స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్ కు వచ్చే పిర్యాదు దారులపట్ల మర్యాద గా ప్రవర్తించాలని ఆదేశించారు,అదె విధంగా ఎవరైనా చట్టవ్యతిరేకంగా బాణాసంచా తయారుచేయడం గాని,నిల్వ ఉంచడం గాని చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చిలకలూరిపేట నారాయణ
# స్కూల్ లోగ్రాడ్యుయేషన్ కార్యక్రమం



**విజేత చిలకలూరిపేట :** నారాయణ స్కూల్, చిలకలూరిపేట లో పిపి 2 నుండి క్లాస్ 1కి, అలాగే క్లాస్ 5 నుండి క్లాస్ 6కి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థుల విద్యా ప్రగతిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. కార్యక్రమంలో చిన్నారులు గ్రాడ్యుయేషన్ డ్రెస్సుల్లో అందంగా కనిపిస్తూ, సర్టిఫికేట్లు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. వారి ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి విచ్చేసి విద్యార్థులను అభినందించారు. అలాగే ఈబికిడ్జ్ జడ్ సి ఓ రేహానీ , ఈబి క్యాంపస్ జడ్ సి ఓ గౌసియా కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు , వైస్ ప్రిన్సిపాల్ వసుంధర , వైస్ ప్రిన్సిపాల్ నాగవర్ధని మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు మాట్లాడుతూ, "గ్రాడ్యుయేషన్ కార్యక్రమం విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ. ఇది వారి కృషి, పట్టుదల మరియు అభ్యాసానికి గుర్తింపు" అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి తమ పిల్లల విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది.

# సంఘం భవనం పునఃప్రారంభం



**విజేత గోపాలపట్నం :** గ్రేటర్ విశాఖ 89 వ వార్డు ఆదర్శనగర్ లొ గల పైడిమాంబ నాయి బ్రాహ్మణ సేవా సంఘం భవనాన్ని పునర్నిర్మాణం గావించి నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చేతులమీదుగా పునః ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి సంఘాలు వ్యక్తుల అభివృద్ధి కి కుటుంబాల సంక్షేమం కు దోహదపడతాయని అన్నారు, కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు కొత్తపాలెం పిఎసిఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్ కుమార్, వార్డు మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్,సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళనకు
# రాజకీయ పార్టీల సహకారం అవసరం

జిల్లాఎన్నికలఅధికారిరాహుల్ శర్మ



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం అని జిల్లా ఎన్నికల రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయపార్టీలుసహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు.మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి బూత్ స్థాయి అధికారి ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంఘం ఎస్ ఐ ఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక భాగమని, అందరూబాధ్యతగావ్యవహరించాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని కూడా ఆయన సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉగాది పురస్కారం గజ్వేల్ కే గర్వకారణం

ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

30యేండ్ల రామకోటి రామరాజు సేవలు అమోఘం



**విజేత గజ్వేల్ :** ఆధ్యాత్మిక రంగంలో గత 30యేండ్ల నుండి విశేష సేవలు అందించినందుకు రామకోటి రామరాజుకు జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారం తెలుగు వెలుగు సంస్థ అదించడం మన గజ్వేల్ గ్రామానికే గర్వకారణం అని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఉగాది జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును శాలువ కప్పి అభినందించారు. నేటి ఆధునిక ప్రపంచంలో కూడా ఆధ్యాత్మికంగా భక్తులను ముందుకు తీసుకురావడం ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాయించడం అయన రామభక్తికి నిదర్శనం అన్నారు. భద్రాచలం దేవస్థాన కల్యానానికి తెలంగాణ నుండి గోటి తలంబ్రాలు ప్రతి సంవత్సరం అందించే అద్భుత అవకాశం మన రామకోటి రామరాజుకు రావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మరెన్నో ఆధ్యాత్మక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మా గ్రామ వాసికి జాతీయ ఉగాది పురస్కారం రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.రామకోటి రామరాజు చేస్తున్న నిశ్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా కూడ రామ నామాన్ని వదలని భక్తుడు అంటే రామకోటి రామారాజే అన్నారు. దేశ వ్యాప్తంగా లక్షల మంది భక్తులను తయారుచేసిన ఘనత రామకోటి రామాజుకే దక్కిందన్నారు.

# ప్రకృతి విపత్తులు ఎప్పుడు వచ్చినా ప్రజల ప్రాణాలను రక్షించడం అత్యంత ముఖ్యము ఎమ్మెల్యే జీఎస్సార్





**విజేత ,గణపురం:** గణపురం మండలం కేంద్రంలోని గణప సముద్రం చెరువులో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్సు ( ఎన్డీఆర్ఎఫ్) నిర్వహించిన మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రకృతి విపత్తులు ఎప్పుడు వచ్చినా ప్రజల ప్రాణాలను రక్షించడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఇటువంటి మాక్ ఎక్సర్సైజ్ల ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి,రక్షణ చర్యలు ఎలా చేపట్టాలి అనే విషయాలపై అధికారులకుస్థానిక ప్రజలకు అవగాహన పెరుగుతుందని తెలిపారు.నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్) బృందం ప్రదర్శించిన రక్షణ చర్యలు అభినందనీయమని, ప్రమాద సమయంలో సమయోచితంగా స్పందించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు.గ్రామస్థులు కూడా అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయంలో అధికారులకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విపత్తుల నివారణ ,రక్షణ చర్యలలో ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు,ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి , ఎంపీడీఓ భాస్కర్, స్థానిక సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ సేవా మిషన్ (జి ఎస్ ఎం) ఫౌండేషన్ ద్వారా ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహణ



**విజేత జీలుగుమిల్లి :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో గ్రామీణ సేవ మిషన్ జిఎస్ ఎం ఫౌండేషన్ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించాలని పోలవరం శాసనసభ్యులు ఉద్దేశంతో అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో పేద మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ స్థాయి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని ఉద్దేశంతో ఈ మెగా క్యాంపును సోమవారం జి ఎస్ ఎం ఫౌండేషన్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం మణుగు రవికుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రామచంద్ర శంకర నేత్రా చికిత్సలయ జంగారెడ్డిగూడెం కంటి వైద్యులు సాయిదుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వైద్యులు ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్ పీడియాట్రిక్ చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించారు అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ వైద్య శిబిరంలో 13 మందికి కంటి ఆపరేషన్ కొరకు రామచంద్ర శంకర్ నేత్ర చికిత్సలయానికి తరలించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిహెచ్ దుర్గరాజు మాజీ రైల్వే ఎంప్లాయ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ సాయి, చిన్న పిల్లల డాక్టర్ లలిత, కంటి డాక్టర్ అప్పారావు, డాక్టర్ అపూర్వ ఆర్గనైజర్ మౌలానా ,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రీయ గోకుల్ మిషన్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ ఆడ దూడల ప్రదర్శన





**విజేత మెంటాడ :** మండల కేంద్రమైన మెంటాడ పశు వైద్య కేంద్రంలో మంగళవారం ఆడ లేగ దూడల ప్రదర్శన జరిగింది.మెంటాడ పరిసర గ్రామాల నుంచి వచ్చిన పుట్టిన నుంచి సంవత్సరంలోపు50 ఆడ లేగ దూడలను పశువైద్యాధికారులు పరిశీలించి పరీక్షించడం జరిగింది. రైతులు తీసుకువచ్చిన దూడలకు నులిపురుగుల మందు పట్టించి దూడల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే తీసుకువచ్చిన రైతులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. 30 మంది రైతులు పాల్గొన్నారు. రైతులకు లేగ దూడల పెంపకం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెంటాడ గ్రామ సర్పంచ్ రేగిడి రాంబాబు, పోరం పశువైద్యాధికారి డాక్టర్ బాల సందీప్, మెంటాడ పశువైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, పశు వైద్య సహాయకులు, ఆఫీస్ సభార్డినేట్స్ రైతులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఇరువురి పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు.

**ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.**

పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

క్షేమంగా గమ్యస్థానాలకు చేరండి

కార్మికులకు రోడ్డు భద్రతపై అవగాహన

'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో ఎస్సై దామోదర్



**విజేత గజ్వేల్:** ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలంటే రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని మార్కుక్ ఎస్సై దామోదర్ కార్మికులకు పలు సూచనలు సూచించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కావేరి కంపెనీ కార్మికులకు సిద్ధిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరూ పాటించడం అత్యంత అవసరమన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. అతివేగం నిర్లక్ష్య డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా కంపెనీల్లో పనిచేసే కార్మికులు ఉదయం రాత్రి షిఫ్టులకు వెళ్లే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించడం, వాహనాల హెడ్‌లైట్లు ఇండికేటర్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చూసుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్ మాట్లాడుకుంటూ వాహనం నడపకూడదని హెచ్చరించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సైదామోదర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కుక్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ రవికుమార్ కంపెనీ యాజమాన్యం,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ముఖచిత్రాన్ని మార్చే పి-ఫోర్

జీరో పావర్టీ లక్ష్య సాధన దిశగా ప్రభుత్వ కృషి

పి-ఫోర్ తొలి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి రవికుమార్, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి





**విజేత,భీమవరం :** పి-ఫోర్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సామాజిక ముఖచిత్రాన్ని మార్చే విప్లవాత్మక చర్య అని జిల్లా ఇన్ చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-ఫోర్ కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా తొలి వార్షికోత్సవ కార్యక్రమాన్ని సోమ వారం భీమవరం త్యాగరాజ్ భవనంలో నిర్వహించారు. మంత్రి రవికుమార్ మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు, మధ్య తరగతి పేదవారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఆర్థిక అసమానతలను తగ్గించి బలహీన వర్గాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమ న్నారు. జిల్లాలో 49,118 బంగారు కుటుంబాలు గుర్తించబడగా వాటిలో 22,762 కుటుంబాలను 2,331 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారన్నారు. సంపన్నులు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతూ తమ సామా జిక బాధ్యతను చాటుతున్నారని, ఎన్నారైలు కూడా ముందుకు వచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తుల భాగస్వా మ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్పొరేట్ సంస్థలు సిఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామా భివృద్ధికి తోడ్పడుతున్నాయని, పి-ఫోర్ కార్యక్రమంలో వినియోగించే ప్రతి రూపాయికి సమగ్ర రికార్డులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని అధికా రులను సూచించారు.భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర--2047 లక్ష్య సాధనలో భాగంగా పి-ఫోర్ కార్యక్రమం కీలకమని, ఒక వ్యక్తి మరొకరికి చేసే ఆర్థిక సహాయం మొత్తం ఈ కార్యక్రమంలో భాగమేనన్నారు. అట్టడుగు మధ్య తరగతి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.ఎన్ఆర్ఐలు,దాత లు ముందుకు వచ్చి భాగస్వాముల వ్వాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుచూపుతో ఈ పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. పింఛన్లు, తల్లికి వందనం, రైతు భరోసా వంటి పథకాలతో పాటు మార్గదర్శకుల సహకారంతో పేదలకు మరింత చేయూత అందుతోందన్నారు. జిల్లాలో మరింత మంది మార్గదర్శకులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ విప్, తాడేపల్లి గూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడారు. అనంతరం పి-ఫర్ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని పలువురిని సన్మానించారు.కార్యక్ర మంలో దాతలు,అధికారులు కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఎక్కడా వోల్టేజీ సమస్యలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ...

విద్యుత్ సేవల్లో మన జిల్లా మూడో స్థానం....

విద్యుత్ శాఖ పనితీరుపై జిల్లా ఇన్ చార్జి మంత్రి రవికుమార్ సమీక్ష...



**విజేత,భీమవరం :** రాష్ట్రంలో ఎక్కడా వోల్టేజీ సమస్యలు లేకుండా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఇన్ చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం భీమవరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాలు, లో వోల్టేజీ సమస్యలు, నూతన సబ్ స్టేషన్లు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, వినియోగదారుల స్పందన వంటి అంశాలపై జిల్లాల వారీగా సమీక్షించారు. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సోలార్ విద్యుత్ అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సేవల్లో రాష్ట్రంలోనే మన జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. రానున్న గోదావరి పుష్కరాల సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ఒక నెల ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లాలో విద్యుత్ సేవలను మరింత మెరుగుపరచి ప్రజల నుంచి 100 శాతం సానుకూల స్పందన సాధించే దిశగా పనిచేయాలని అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, తాడేపల్లిగూడెం, ఆచంట ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పితాని సత్యనారాయణ, జెసి టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఐడి బెట్టింగ్....

రూ. వెయ్యి నుంచి రూ. లక్షల వరకు

అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో

ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంల ద్వారా డబ్బులు బదలీలు







**విజేత బిచ్కుంద :** ఐపీఎల్ మొదలవగానే ఐడి బెట్టింగ్ జోరందుకుంటుంది. ఇంట్లో కూర్చొనే సంపాదించవచ్చు... బాల్ టు బాల్కు.. రన్ టు రన్ కు పెట్టుబడును పెట్టి నష్టపోతున్నారు. పెట్టుబడి మీరు పెట్టండి.. కలిసొస్తే గంటల్లో దానికి రెండు మూడు రెట్లు సంపాదించవచ్చు అంటూ... బుకీలు బెట్టింగ్లో పాల్గొనే యువతను ఆకర్షిస్తూ.. బెట్టింగ్ నడిపే వారు మాత్రం లక్షలు వెనకేసుకుంటున్నారు. చాలాసార్లు గతంలో పలువురు బెట్టింగ్ నడిపే వారిని పోలీసులు అరెస్టు చేసిన ఇప్పటికీ చాప కింద నీరులా ఆన్లైన్ బెట్టింగ్ పలువురు నడిపించడం విశేషం. బెట్టింగ్ కోసం బొకేలు ఆన్లైన్లో ప్రత్యేకంగా ఓ యాప్ నే రూపొందించుకున్నారు. ఐడి బెట్టింగ్ లో కొందరు ప్రత్యేకంగా ఒక గ్రూప్ గా ఏర్పడి అందులోనుండి అందరూ బెట్టింగ్ కార్యాకలాపాలు కొనసాగిస్తారు. ఫోన్ పే గూగుల్ పే పేటీఎం ద్వారా లక్షల్లో డబ్బులు బదలీలు చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో కొందరు బుకీలు ఈ ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన యువత ఉన్నది పోగొట్టుకొని అప్పులపాలై, ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రతి సంవత్సరం ఈ బెట్టింగ్ ద్వారా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఏది ఏమైనా ఆన్లైన్ బెట్టింగ్ నివారణకు పోలీసులు అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులను వేగవంతం చేయాలి

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశానిర్దేశం

కందకుర్తి పుష్కరఘాట్ సందర్శన





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వచ్చే ఏడాది జూలైలో అట్టహాసంగా జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి పుష్కర ఘాట్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పక్షం రోజుల క్రితం కూడా ఈ పుష్కర ఘాట్ ను సందర్శించిన సమయంలో అధికారులకు పురమాయించిన పనులను వారు ఏమేరకు చేపట్టారు అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. పుష్కర ఘాట్ కు వచ్చే మార్గాలలో రహదారుల మరమ్మతులు, విస్తరణ పనులను, శివాలయం వద్ద కొనసాగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని అన్నారు. పుష్కరాల సమయంలోనే కాకుండా ఈ ప్రదేశానికి సాధారణ సమయాలలోనూ భక్తులు తరలివస్తారని, వారి సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు భక్తులకు కనీస వసతులు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. గోదావరి పుష్కరాలకు త్రివేణి సంగమ ప్రాంతం అయినందున ఈ ఘాట్ వద్ద పుణ్య స్నానాల కోసం ప్రముఖులతో పాటు, లక్షలాదిగా భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రాకపోకలకు ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ఆయా మార్గాలలో అవసరమైన చోట కల్వర్టుల నిర్మాణాలు సైతం చేపట్టాలన్నారు. వి.వి.ఐ.పీల కోసం హెలిప్యాడ్ ను నిర్మించాలని, వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, భక్తులు బస చేసేందుకు వీలుగా తగిన వసతి, షామియానాలు వంటి వాటిని నాణ్యతతో చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చూడాలన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ కందకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెంజల్ మండల అధికారులతో సమావేశం అయ్యారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, జనాభా గణన ప్రక్రియల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, దేవాదాయ శాఖ అధికారులు కమల, విజయరామారావు, తహసిల్దార్ శ్రవణ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులున్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి

జిల్లా స్థాయి కమిటీ

సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికరకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో సైతం మత్తు పదార్థాల గురించి ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన దాభాలలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. తద్వారా ఓపీఎం (నల్లమందు) వంటి వాటి వినియోగాన్ని గుర్తించి నియంత్రించవచ్చని సూచించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు.మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య తెలిపారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల,.డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం....

అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీరామమూర్తి, పూర్ణ చంద్ర రావు, ట్రెజరర్ వరప్రసాద్....

ప్రతిఒక్కరు 45 నిమిషాల పాటు తప్పనిసరిగా నడవాలి .. డిస్టిక్ గవర్నర్ గోపి...



**విజేత,భీమవరం :** ఆల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని భీమవరం ఎల్ హెచ్ టౌన్ హాల్లో నిర్వహించారు. 201 డిస్టిక్ గవర్నర్ వడుపు గోపి నూతన కార్యవర్గ సభ్యులుచే పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. ఆల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భీమాల శ్రీరామమూర్తి, కార్యదర్శి మెంటే పూర్ణ చంద్ర రావు, ట్రెజరర్ బిఎన్ వి వరప్రసాద్, జాలివాకర్ గుడివాడ వీరస్వామి, గౌరవ సలహాదారులు కోళ్ల నాగేశ్వరరావు, తోట భోగయ్య, లీగల్ అడ్వైజర్స్ ఆరేటి ప్రకాష్, పెరికల అర్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ జీకేవి ప్రసాద్, అడపా బాబ్జి, వర్కింగ్ కమిటీ సభ్యులు డి శ్రీధర్ రాజు, మోపిదేవి సత్యనారాయణ, పి రామ్మోహన్రావు, బొండా వెంకన్న గుప్తా, కే రాము కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ నల్లం రఘుబాబు, కుక్కల బాల ప్రమాణ స్వీకా రం చేశారు.డిస్టిక్ గవర్నర్ గోపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 45 నిమిషాల పాటు తప్పనిసరిగా నడవాలని, ఈ వాకర్స్ క్లబ్ లు అన్ని కూడా నడకతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ ఫెలోషిప్ (ఎంజిఎఫ్) గా చేరాలని, దానివల్ల సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి పేదలకు సహాయపడ టానికిఉపయోగపడుతుందన్నారు. ఫాస్ట్ గవర్నర్ డా యిర్రింకి సూర్యా రావు మాట్లాడుతూ పట్టణంలో 16 క్లబ్బులు ఏకతాటిపై వచ్చి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.నూతన అధ్యక్షులు శ్రీరామ మూర్తి మాట్లా డుతూ పట్టణంలోని అన్ని క్లబులను కలుపుకుని మంచి సేవా కార్యక్ర మాలు చేస్తానని, ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ కు తన సహకారం అందిస్తానన్నారు. 201 డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కొప్పి నీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ నడువు నడిపించు అనే నినాదంతో ప్రతిఒక్కరూ కూడా నడవాలని, 10 మంది చేత నడిపించాలని, సామా జిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాస్ట్ ఆల్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నడింపల్లి మహేష్, 201 డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కొప్పినీడి సూర్య ప్రకాష్, గన్నాబత్తుల శ్రీనివాస్, సరిపిడకల రామారావు, బోస్ రాజు, సాయిజీ రావు,యిల్ల మధు, కురి శేటి గోపాలకృష్ణ, జూలూరి మూర్తి, బొండా హనుమంతరావు, చీమకుర్తి నరసింహారావు, పడాల వాసు ఉలవల నరసింహారావు, పిడి నరసింహారాజు పాల్గొన్నారు.

# మెగాస్టార్ వీరాభిమాని కాసారామ శ్రీను

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ వీరాభిమాని

మండలనేని చరణ్ తేజ

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**విజేత చిలకలూరిపేట :**మెగాస్టార్ చిరంజీవి అంటే కేవలం అభిమానం మాత్రమే కాదు, ఆయన ఆశయాలను ఊపిరిగా మార్చుకుని సేవాపథంలో నడుస్తున్న చిలకలూరిపేట మెగాస్టార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాసారామ శ్రీను పుట్టినరోజు వేడుకలు నేడు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా చిలకలూరిపేట జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ తన ఆత్మబంధువు శ్రీనుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతర సేవా యోధుడు: 60 సార్లు రక్తదానం మెగాస్టార్ పిలుపుని అందుకున రక్తదాన ప్రాముఖ్యతను చాటిచెప్పడంలో కాసారామ శ్రీను ఎప్పుడూ ముందుంటారు. కేవలం రక్తదాన శిబిరాలు నిర్వహించడమే కాకుండా, స్వయంగా 60 సార్లు రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కోసం ఆయన చేస్తున్న కృషి అమోఘమని, అభిమానులందరికీ ఆయనొక స్ఫూర్తిప్రదాత అని మండలనేని చరణ్ తేజ కొనియాడారు.

**చిరంజీవి వీర విధేయుడిగా గుర్తింపు**

చిలకలూరిపేట నియోజకవర్గంలో మెగా అభిమానులందరినీ ఏకతాటిపైకి తెస్తూ, చిరంజీవి గారి సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీను నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన నిబద్ధత, సేవా గుణం మెగా అభిమాన లోకంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి.

**మండలనేని చరణ్ తేజ శుభాకాంక్షలు**

నా ఆత్మబంధువు కాసారామ శ్రీను గారికి పుట్టినరోజు శు భాకాంక్షలు. సమాజ సేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని మండలనేని చరణ్ తేజ తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

కలెక్టర్ ఇలా త్రిపాఠి

రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరుగగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న 55 బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేం దుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత ఇసుక లోడ్ తో కూడిన వాహనాలు తిరగకుండా నిఘా ఉంచాలన్నారు. స్కూల్ బస్సుల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి వాహనం తగిన ఫిట్ నెస్ కలిగి ఉండాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ లోడ్ తో వెళ్ళే వాహనాలను నియంత్రించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. అతి వేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరావు, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నియోజక వర్గంలో 2 వేల సోలార్ కనెక్షన్లు...

గృహాలకు అవసరమైన విద్యుత్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చు...

కొవ్వాడ గ్రామంలో సోలార్ విద్యుత్ యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, మంత్రి రవికుమార్, కేంద్ర మంత్రి శ్రీనివాస రావు....





**విజేత,భీమవరం ;** సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గృహాలకు అవసరమైన విద్యుత్ మనమే ఉత్పత్తి చేసుకోవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం కొవ్వాడ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ గృహాలపై సోలార్ విద్యుత్ యూనిట్లను మంత్రి రవికుమార్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజుతో కలిసి ప్రారంభించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద కొవ్వాడ గ్రామంలో ఎస్సీ లబ్ధిదారుల గృహాలకు ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి నాటికి ప్రతి నియోజక వర్గంలో కనీసం 2,000 సోలార్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గృహాలపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం గణనీయమైన సబ్సిడీ అందిస్తున్నదని మంత్రి వెల్లడించారు. 2 కిలో వాట్ల సామర్థ్యానికి రూ 60 వేల వరకు సబ్సిడీ, 3 కిలో వాట్ల సామర్థ్యానికి రూ 78 వేల వరకు సబ్సిడీ సోలార్ యూనిట్ ఏర్పాటు చేయాలనుకునే లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇచ్చి వెంటనే ప్యానెల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును వినియోగించుకుని మిగిలిన విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించవచ్చని మంత్రి వివరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ డిస్కంలు యూనిట్‌కు రూ 2 కు పైగా ధరకు కొనుగోలు చేస్తాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టి పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద త్వరలోనే వ్యవసాయ కనెక్షన్లకు రోజుకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ సర ఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభిం చనున్నట్లు తెలిపారు.కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలు, కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సోలార్ విద్యుత్ రంగానికి పెద్దపీట వేశారని తెలిపారు. మొదటగా గుజరాత్‌లో ప్రారంభమైన సోలార్ కార్యక్రమాలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తరించా యని వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సబ్సిడీలను అందిస్తున్నాయన్నారు. సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గృహ అవసరాలకు వినియోగించు కోవడంతోపాటు మిగులు విద్యు త్తును గ్రిడ్‌కు పంపించి ఆదాయం పొందవచ్చునన్నారు. మిగులు విద్యుత్తుకు యూనిట్‌కు సుమారు రూ 2.06 చెల్లింపు జరుగుతుందని, రాబోయే రోజుల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థ దేశంలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతరామలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమా నులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# పదవి లేకున్నా ప్రజాసేవలో కొనసాగాలి



సర్పంచ్ లకు ఎమ్మెల్యే సూచన



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పదవి ఉన్నా,లేకున్నా సర్పంచ్ లు ప్రజాసేవ కొనసాగించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మంగళవారం సర్పంచులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. 5 సంవత్సరాలుగా సర్పంచ్ లు గా పనిచేసి ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయ నున్న సర్పంచులు అందరినీ ఎమ్మెల్యే సత్కరించి నూతన వస్త్రాలు బహూకరించారు. మండల పరిషత్తు అధ్యక్షు రాలు పొనుకుమాటి శేషులత కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో, పదవులతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజా జీవితంలో ఉండి,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారికి ప్రజలలో ఎల్లప్పు డూ గుర్తింపు ఉంటుందన్నారు. గత వైసిపి హయాంలో సర్పంచులకు గౌరవం లేకుండా చేశారని విమర్శించారు. కూట మి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా గ్రామాలకు మహార్దశ తీసుకువచ్చారని చెప్పారు. సర్పంచులకు గౌరవ మర్యాదలతో పాటు, నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించారన్నారు. సర్పంచ్ లు ప్రజలలో తిరగలేని పరిస్థితి నుంచి,తమ గ్రామ అభివృద్ధికి పాటుపడ్డామని ధైర్యంగా చెప్పుకునే విధంగా పవన్ అవకాశం కల్పించారని అన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల సహకారంతో రాష్ట్రంలో ప్రతిపంచాయతీ ప్రగతి పథంలో పయనిస్తుం దన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సర్పంచు లు అందరూ ఎంతో సంతృప్తిగా పదవీ విరమణ చేసే పరిస్థితులు నెలకొన్నయన్నా రు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టే నాటికి తాడేపల్లిగూడెంలో ఏ గ్రామానికి వెళ్లాలన్నా భయపడే పరిస్థితి ఉందని రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గ్రామీణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని విమర్శించా రు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ భారీగా నిధులు కేటాయించారని,ప్రతి గ్రామానికి నాణ్యమైన రోడ్లు నిర్మించామని అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించి, విద్యుత్తు,రక్షిత మంచినీరు తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో కూడా వైసిపి నాయకులు రాజకీయం చేయడం తగదని విమర్శించారు.తాను పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి సర్పంచ్ ను,ప్రతి ఎంపీటీసీని గౌరవించి, ఆయా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని అన్నారు. వైసిపి నేతలు విష ప్రచారంతో అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని,ఈ విషయం ప్రజలు గమనించాలన్నా రు.తమ పదవి కాలంలో గ్రామాల అభివృద్ధికి కృషిచేసిన సర్పంచ్ లు అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. సమావేశానికి ముందు తాహాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వి బి జి రామ్ జీ పథకం నిర్వహ ణ కార్యాలయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.వంద రోజులు పని దినాలను దిగ్విజయంగా నిర్వహించిన ఇద్దరు మహిళలను సత్కరించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ ప్రత్యేక అధికారి జీవీకే. మల్లికార్జున రావు,మండల పరిషత్తు అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, పురపాలక సంఘ కమీషనర్ ఎమ్. యేసు బాబు, జడ్పిటిసి ముత్యాల ఆంజనే యులు, పుల్లా బాబి, పసుమర్తి రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు, చాపల రమేష్, మద్దాల మణికుమార్, గట్టెం నాని,సర్పంచులు,మండల పరిషత్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై కలెక్టర్ సమగ్ర పరిశీలన









**విజేత,సంగారెడ్డి :** జిల్లాలో విద్యా మరియు శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశు భ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశు భ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ,తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేసి దళిత, గిరిజన, పేదల సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి



**విజేత మెంటాడ :** దళిత గిరిజన ఇతర పేదలు తరతరాలుగా బంజరు, కొండ పోరంబోకు, తదితర ఇతర ప్రభుత్వ భూములు జీవనోపాధి కోసం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు మరి కొంతమంది భూముల లేక వ్యవసాయ పనులు లేక పొట్ట చేత పట్టుకుని జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కొంతమందికి సాగు చేస్తున్న భూములకు పట్టాలు లేక అన్నదాత సుఖీభవ, బ్యాంకు రుణాలు, పంట నష్టపరిహారాలు, ప్రభుత్వం ద్వారా భూమి అభివృద్ధి పనులు ఇతర రాయితీలు పొందలేక పోతున్నారు. పట్టాలు పొందాలంటే అసైన్డ్ కమిటీ లేదు. అసైన్డ్ కమిటీ లేకపోయినా పట్టాలిస్తామని అధికారులు చెబుతున్నారు కానీ అది ఆచరణకు నోచుకోలేదు. స్థానికంగా సిఫార్సులు చేసే ఆమోదానికి పెట్టడం లేదు గతంలో అసైన్డ్ కమిటీ ద్వారా ఈ పని జరిగేది కావున తక్షణమే కమిటీ ఏర్పాటు చేసి దళిత గిరిజన పేదల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలలి. మండలంలో సుమారు వెయ్యి మంది పేదలకు సర్వే చేసి గుర్తించడం జరిగింది అలాగే అన్యాక్రాంతమైన భూమి కూడా వెలుగులోకి వస్తుంది ప్రభుత్వ అధికారులు భూములకు పట్టాలు ఇవ్వడం కోసం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని మరియు అసైన్డ్ కమిటీని కూడా ఏర్పాటు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తూ మంగళవారం మండల తహసీల్దార్ విజయభాస్కర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తామరపల్లి సోములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి

గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**విజేత,మాసాయిపేట :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# కల్లు కాదు... కాలకూట విషం..

కందర్ పల్లి గ్రామంలో జోరుగా కల్తీకల్లు విక్రయాలు

మత్తుకు బానిస అవుతున్న యువత, ఆగమవుతున్న కుటుంబాలు





**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ లోని కందర్ పల్లి గ్రామంలో జోరుగా కల్తీకల్లు అమ్ముతున్న ఎవరు కూడా పట్టించుకోవడం లేదు యథేచ్ఛగా కల్తీకల్లు అమ్ముతూ కాసులు పోగేస్తున్నారు. కల్తీ కళ్ళు మత్తుకు బానిసైన యువత చుట్టుపక్కల గ్రామాల నుండి రోజుకు వందలది మంది వచ్చి గ్రామంలో కల్తీ కళ్ళు సేవిస్తున్నారు. తాగిన మత్తులో యువకులు ఎక్కడపడితే అక్కడ మతిస్థిమితం లేని స్థితిలో పడి ఉంటున్నారు. కల్తీకల్లుకు బానిసైన యువకులు కల్తీ కళ్ళు సేవించనిదే దినం గడవలేని పరిస్థితి బిచ్కుంద మండలంలో నెలకొంది. ఇంత జరుగుతున్నప్పటికిని సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. నీళ్లతో కల్తీకల్లు తయారు చేస్తున్నారు. చెట్ల ద్వారా వచ్చే కల్లు అనుకోని ప్రజలు భ్రమలో ఒకటి నుండి రెండు సీసాలు తగగానే మత్తు మాయాలోకంలోకి వెళు తున్నారు. రోగాల బారిన పడి అనారోగ్య సమస్యలుఎదుర్కొంటారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు డిపోలపై నిఘా పెట్టి ప్రజలను మత్తులోకి వెళ్లకుండా కల్లు కలపడంలో గేజ్ చూసి మోతాదుకు మించి మత్తు వేయకుండా చూడాలని ప్రజల ఆరోగ్యం కాపాడాలని వారు కోరుతున్నారు. అధికారులు డిపోలపై దాడులు చేసి శుభ్రత పాటించని కల్లు డిపోలను సీజ్ చేయాలని, వాటికి లైసెన్సు ఉందా లేదా అని కూడా ఖచ్చితంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# చినుకు పడితే చిత్తడే...

చెరువును తలపిస్తున్న బిచ్కుంద ప్రధాన రోడ్డు..

రోడ్డంతా బురద మయం ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజల ఆశాభావం



**విజేత బిచ్కుంద :** దేదో బుడద గుంట కాదు, బురద కాలువ కాదు బిచ్కుంద మున్సిపల్ లోని ప్రధాన రహదారి. అంబేద్కర్ చౌరస్తా నుండి కమ్మరి గుడి వరకు గల ప్రధాన రహదారి చిన్నపాటి వర్షానికే బురద గుంటగా మారిపోతుంది. వేసవి కాలం చిన్నపాటి వర్షానికి ఇలా మారితే వర్షాకాలంలో ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి చాలా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. రోడ్డంతా గుంతలు బురద నీటితో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలయినా ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో రోడ్డంతా అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వాలు మారిన రోడ్డు పనులు జరగకపోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు చొరవ తీసుకొని రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ మెరుపు దాడులు

రికార్డుల స్వాధీనం పన్నుల వసూళ్లు, అనుమతులపై ఆరా



**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. దాడుల సమయంలో కార్యాలయ గేట్లు మూసివేసి లోపల ఉన్న పలు రికార్డులను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేసిన అధికారులు ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులు, బిల్లుల చెల్లింపులు, పన్నుల వసూళ్లలో ఉన్న లోపాలపై దృష్టి సారించారు. పలువురు అధికారులు, సిబ్బందిని విడివిడిగా విచారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా డీఎస్పీ వై. రమేష్ మాట్లాడుతూ, సత్తుపల్లి మున్సిపాలిటీపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. ఇంటి పన్నులు, నీటి పన్నుల వసూళ్లలో జాప్యం జరిగినట్లు గుర్తించామని చెప్పారు. సిబ్బంది హాజరు విషయంలో కూడా లోపాలు ఉన్నాయని, కార్యాలయ పరిపాలనలో అవ్యవస్థలు బయటపడ్డాయని పేర్కొన్నారు. డీజీ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, కార్యాలయానికి చెందిన హెచ్‌ఓడీల నివాసాల్లో కూడా సోదాలు చేపట్టినట్లు వెల్లడించారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ఉన్నతాధికారులకు సమర్పిస్తామని డీఎస్పీ తెలిపారు.



# అన్నారం మిషన్ భగీరథ ట్యాంకులపై డీఈ ఆకస్మిక తనిఖీ

నీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలన

మిషన్ భగీరథ డిఈ పల్లవి



**విజేత మెదక్ :** పాపన్నపేట మండలం, అన్నారం గ్రామీణ ప్రజలకు శుద్ధ తాగునీరు అందించే లక్ష్యంతో అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం పనితీరును తెలుసుకునేందుకు మిషన్ భగీరథ డి ఈ డీఈ మంగళవారం పాపన్నపేట మండలం పరిధిలోని అన్నారం గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలోని మిషన్ భగీరథ ట్యాంకులను పరిశీలించి నీటి సరఫరా పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ట్యాంకులకు వచ్చే నీటి ప్రవాహం, నిల్వ స్థాయిలు, పంపింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించారు. నీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై కూడా డీఈ ప్రత్యేక దృష్టి సారించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రజలకు సమయానికి తాగునీరు అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ట్యాంకుల పరిస్థితి, నీటి సరఫరా, ఎదురవుతున్న సమస్యలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలతో నేరుగా మాట్లాడి నీటి సరఫరా పరిస్థితిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదివాసి నాయకపోడ్ కులస్తులను బలోపేతం చేయాలి

**అర్హులైన పేద కులస్తులకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేయాలి**

**సంఘం జిల్లా బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాంచందర్**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా ఆదివాసి నాయకపోడ్ కులస్తుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్ మున్సిపల్ పట్టణ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారులోని భీమన్న గుడి వద్ద మంగళవారం సంఘం జిల్లా బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాంచందర్, గౌరవధ్యక్షులు బండారి భోజన్నలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఆదివాసి నాయకపోడ్ కులస్తులకు సంఘ భవనం లేకపోవడం దృష్ట్యా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని త్వరలో కలిసి సంఘ భవన నిర్మాణానికి స్థలం, నిధులు మంజూరు చేయించే దిశగా కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ఆదివాసి నాయకపోడ్ కులస్తులను బలోపేతం చేయాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద కులస్తులకు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో జిల్లాలోని ఉద్యోగులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సుమారు 20 వేల మంది ఆదివాసి నాయకపోడ్ కులస్తులతో మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శివ శంకర్, ఉద్యోగుల సేవా సంఘం అధ్యక్షుడు పుట్ట రాజేశ్వర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కొౌసెడుగూ , అధికార ప్రతినిధి పుట్టా దుర్గ మల్లేష్ , మండల కార్యవర్గ సభ్యులు సుమారు 30 మంది పాల్గొన్నారు.



# టీయూడబ్ల్యూజే హెచ్-143 నియోజకవర్గ నూతన జనరల్ సెక్రెటరీగా మొలుగు శ్రీనివాస్

**తెంజు నూతన అధ్యక్షునిగా వరికుప్పల అశోక్ ఏకగ్రీవ ఎన్నిక.**





**విజేత, ఇబ్రహీంపట్నం :** జర్నలిస్టుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసే టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నూతన జనరల్ సెక్రెటరీగా మొలుగు శ్రీనివాస్, తెంజు నూతన అధ్యక్షునిగా వరికుప్పల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని వైష్ణవి గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ప్రధాన కార్యదర్శి గాదం రమేష్, నియోజకవర్గ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ సమక్షంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నూతన జనరల్ సెక్రెటరీగా మొలుగు శ్రీనివాస్, తెంజు నూతన అధ్యక్షునిగా వరికుప్పల అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఈ ఎన్నిక పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.వెంకటేష్, రాష్ట్ర నాయకులు బిరుదు చందర్, పల్లె వెంకన్న, రాఘవేంద్ర చారి, హరికృష్ణ రెడ్డి నియోజకవర్గంలోని సీనియర్ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ను సన్మానించిన బల్కంపేట్ వీరశైవ సేవా సమాజం



**విజేత,షాద్నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు షాద్ నగర్ వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బసవేశ్వర్ ను కిషన్ నగర్ వేద పాఠశాల లో అగ్గనూర్.బసవేశ్వర్ ను సన్మానించిన్న బల్కంపేట్ వీరశైవ సేవా సమాజం సభ్యులు, అనంతరం అధ్యాపకులు శ్రీ సంగయ్య స్వామి మరియు విద్యార్థులు వేద మంత్రోచనాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కొత్తూరు వైద్యం శేఖర్ అప్ప చంద్రశేఖర్, శక్తి ప్రకాష్, వీరప్ప, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సేవలు అభినందనీయం

**ఘనంగా సత్కరించిన ఏపీయూడబ్ల్యూజే**



**విజేత విశాఖ బ్యూరో :** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గా సేవలందించి కాకినాడ కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ను మంగళవారం తన చాంబర్లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే) గాజువాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖ జిల్లా కలెక్టర్ గా హరేంధిర ప్రసాద్ పేద,సామాన్య జనం సమస్యల పట్ల తక్షణమే స్పందించి వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేశారన్నారు,జర్నలిస్టుల సంక్షేమానికి కూడా తన వంతుగా సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు, జర్నలిస్టుల అక్రిడియేషన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రెండో జాబితా విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, దానిపై సానుకూలంగా స్పందించి తక్షణమే ఆ ప్రక్రియను పూర్తి చేయడానికి అంగీకారం తెలిపారు, ఈ సందర్భంగా గజమాలతో సత్కరించి ఆయన సేవలను తెలియజేసే ఫోటో ఫ్రేమ్ ను జర్నలిస్టులు అందజేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి జర్నలిస్టులు తమ వంతుగా అందించిన సహకారం అభినందనీయమన్నారు,ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ అధ్యక్షులు డా. ఎం. ఆర్. ఎన్. వర్మ, ఏపీయూడబ్ల్యూజే విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కే. రాము, ప్రధాన కార్యదర్శి ఆర్.రామచంద్రరావు, గాజువాక శాఖ అధ్యక్షులు కొయిలాడ పరుశురాం, స్థానిక పత్రికల సంఘం అధ్యక్షులు పి. సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. చంద్రమోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.హరనాథ్, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి, బి . నారాయణరావు, అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొల్లి కమల్ కుమార్, రామరాజు,బి. ఎ. నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన కరీంనగర్ నగరపాలక సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం







**విజేత,కరీంనగర్ టౌన్ :** నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో జరిగిన బడ్జెట్, సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతంతో ప్రారంభమైన పాలకవర్గ సమావేశాలు దేశ జాతీయ గీతాలాపనతో ముగిసింది. నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరం అంచనాలు, సవరించిన బడ్జెట్ పద్దుల ఆమోద నిమిత్తం 312.42 కోట్ల రూ. బడ్జెట్ కు, 11 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బడ్జెట్ లో నగరపాలక సంస్థ ఆదాయం నుండి పౌరుగు సేవలు, ఉద్యోగ జీతాలు, పారిశుధ్య నిర్వహణ, రుణ వాయిదాల చెల్లింపులు, 10 శాతం నిధులను సోంత ఆదాయ వనరులు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్స్ కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నుండి వనమహోత్సవం కు కేటాయించారు. నగరపాలక సంస్థ నిధుల నుండి 1/3 నిధులను విలీన గ్రామాల డివిజన్ ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రాంతాలు, మైనారిటీ, మురికి వాడ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్ లో కేటాయించడం జరిగింది. అంతేకాక మిగిలిన నగరపాలక సంస్థ నిధులను వివిధ వార్డుల అభివృద్ధి పనులకు కేటాయించారు. బడ్జెట్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ గ్రాంట్ల వచ్చే ఆదాయం తో పాటు నగరపాలక సంస్థ ఆధాయం నుండి వచ్చే ఆధాయ వ్యయాల పై చర్చించి బడ్జెట్ అంచనాలు, సవరించిన బడ్జెట్ ఆమోదం తెలిపారు. సర్వసభ్య సమావేశం జీరో అవర్ లో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, లీకేజీలు, ఆస్తి పన్నుల వసూళ్ల వాటి హెచ్చు తగ్గులు, రోడ్లు, డ్రైనేజీలు, సిగ్నల్స్, ప్లాస్టిక్, వీది కుక్కలు, కోతుల స్వైర విహారం, ఎంక్రోజ్ మెంట్, భవన నిర్మాణ అనుతులు, పార్కుల నిర్వహణ, వీది దీపాల నిర్వహణ, స్మశాన వాటికల నిర్వహణ, వనమహోత్సవ నిర్వహణ లాంటి తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. డివిజన్ల వారిగా పాలకవర్గ సభ్యుల సమస్యల పై మేయర్, కమీషనర్ లు వివరణ ఇచ్చారు. అధికారుల పనితీరు పై పాలకవర్గ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ పలువురి పనితీరు పై సభలో ప్రసంగించారు. పాలకవర్గ సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్య పై మేయర్ కొలగాని శ్రీనివాస్ వివరణ ఇస్తూ దశల వారిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కొసం 312 కోట్ల బడ్జెట్ ను ప్రవేశ పెట్టి పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఆమోదం తెలిపామన్నారు. ప్రవేశ పెట్టిన బడ్జెట్ నగర ప్రజల ఆకాంక్షకు అభివృద్ధి లక్ష్యాలకు ప్రతి రూపమన్నారు. డివిజన్ల వారిగా సభ్యులు సభ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించి విలీన గ్రామాల డివిజన్ల తో పాటు అన్ని డివిజన్లను సమాంతరంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్ల తో పాటు శివారు ప్రాంతాల డివిజన్ల ను నగరంతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ఈ బడ్జెట్ లో పెద్దపీట వేశామని తెలిపారు. నగర అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని పాలకవర్గ సభ్యుల, అధికారుల సభ్యుల సమన్వయం తో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కరీంనగర్ ను స్మార్ట్ క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే మహా యజ్ఞం లో పాలకవర్గ సభ్యుల కృషి ఎంతో అవసరమని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులను తెచ్చేందుకు కృషి చేస్తామని పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగిందని నగర అభివృద్ధి కొసం పార్టీలకు అతీతంగా పాలకవర్గ సభ్యుల ప్రవేశ పెట్టిన బడ్జెట్, ఎజెండా అంశాలకు ఆమోదం తెలిపారని,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధి కోసం డివిజన్ కు 10 లక్షలు కేటాయించి 66 డివిజన్ల కు 6.60 కోట్ల అభివృద్ధి పనులకు కేటాయించి ఆమోదం తెలిపామన్నారు. అంతే కాకుండా కౌన్సిల్ ఆమోదం తో లైటింగ్ నిర్వహణ కు సంబంధించిన లాడర్ ను కొనుగోలు చేయటకు చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ కొసం అదనంగా ప్రతి డివిజన్ కు ఒక ఆటో రిక్షా ఏర్పాటు కు ఆమోదం తీస్కుంటున్నట్లు తెలిపారు. వేసవి సమ్మర్ ఆక్షన్ ప్రణాళిక ద్వారా నగర ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా ప్రతిపాదనలు ఆమోదం తెలిపామన్నారు. నీటి సరఫరా లో లీకేజీలను గుర్తించి అరికట్టేందుకు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ప్రతి డివిజన్ల లో నూతనంగా వీది దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 900 లైట్లకు టెండర్లు పిలిచామని 200 లైట్లు రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న లైట్లను డివిజన్ల వారిగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 70 వాడ్స్ లైట్లకు కూడ టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నగరంలో వీది కుక్కల బెడద నేపథ్యంలో వాటి బర్త్ కంట్రోల్ ఆపరేషన్ కు చర్యలు చేపట్టామని తెలిపారు. నూతనంగా బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ సెంటర్ ను నిర్మాణం చేశామని వాటిలో 32 కెనల్స్ పూర్తి అయ్యాయని మగితా 68 కెనల్స్ పూర్తి చేసి త్వరలోనే బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ సెంటర్ ను ప్రారంభం చేసి కుక్కల నియంత్రణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 66 డివిజన్ల లో పాలకవర్గ సభ్యులు దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను దశల వారిగా పరిష్కరించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. 50 కోట్ల నిధులను అన్ని డివిజన్ల అభివృద్ధి కోసం వినియోగిస్తాయ తెలిపారు. ప్లాస్టిక్ నివారణ చర్యల పై కూడ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు నగర పారిశుధ్య మరింత మెరుగు పరిచి ప్రతి డివిజన్ పరిశుభ్రంగా ఉంచుతామన్నారు. నగరపాలక సంస్థ ఆదాయం పెంచే మా పాలకవర్గం పని చేస్తున్నారు. పన్నుల రూపంలో వచ్చే ఆదాయం విషయంలో ఎలాంటి రాజీ లేకుండ నగరపాలక సంస్థ ఆదాయ మార్గాలను పెంచుతామని తెలిపారు. దీనికి పాలకవర్గ సభ్యుల కృషి సహాకారం ఎంతో అవసరమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆదాయ మార్గాలను అన్వేషిస్తామని అన్నారు. నగరంలో రోడ్డు ఎంక్రోజ్ మెంట్ సమస్యలతో అక్రమ కట్టడాల పై కూడ తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# భీమవరంలో అత్యాధునిక డ్రోన్ షోరూం?ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, మంత్రి కొల్లు రవీంద్ర.....

**వ్యవసాయం, పోలీస్ రక్షణ రంగాలకు డ్రోన్లు కీలకం: జేడీకే సంస్థ...**

**విజేత,ఉండి:** పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నగరంలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ జేడీకే సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక డ్రోన్ షోరూం మరియు శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణం రాజు, ఎక్సైజ్ మరియు ప్రోహిబిషన్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జ్యోతి ప్రజ్వ లన చేసి షోరూంను ప్రారంభించారు. భవిష్యత్తు అంతా డ్రోన్లదే ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తు అంతా డ్రోన్ టెక్నాలజీ పైనే ఆధార పడి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పోలీస్ వ్యవస్థకు నిఘా కోసం, వ్యవ సాయ రంగంలో పురుగుమందుల పిచికారీ కోసం,మరియు రక్షణ రంగంలో (యుద్ధాలలో) డ్రోన్ల వినియోగం అనివార్యమైందని తెలిపారు.?ప్రత్యేక



శిక్షణా కేంద్రం వినియోగదారులు కేవలం డ్రోన్లను కొనుగోలు చేయడమే కాకుండా, వాటిని సురక్షితంగా మరియు సమర్థవంతంగా ఎలా ఆపరేట్ చేయాలో నేర్పించడానికి ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగు తుందని వారు వెల్లడించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఒక సమగ్ర కేంద్రం భీమవరంలో ప్రారం భం కావడం శు భపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.?అత్యాధునిక పరిశోధనలుభవిష్యత్తులో కేవలం వస్తువులనే కాకుండా,అత్యవసర



పరిస్థితుల్లో మనుషులను,మానవ అవయ వాలను ఒక చోట నుండి మరొక చోటకి వేగంగా తరలించే రోబోటెక్ టెక్నాలజీపై పరిశోధనలు జరుగుతున్నాయని, త్వరలోనే ఆ సేవలను కూడా అందుబాటులోకి తెస్తామని నిర్వాహకులు వివరించారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ మరియు జిల్లా ప్రజలు, రైతాంగం సద్వి‌ని యోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంస్థ ప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

# లైన్‌మెన్ నిర్లక్ష్యం విద్యుత్ షాక్‌తో యువకుడికి తీవ్ర గాయాలు

**ఎల్సీ ఇచ్చి పనిలో ఉండగానే లైన్ ఆన్ ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తోన్న జేఎల్ఎం పై ఆరోపణలు**

**విజేత మెదక్ :** పాపన్నపేట మండలం కొడుపాక గ్రామంలో లైన్‌మెన్ విధుల్లో నిర్లక్ష్యం వహించడం వల్ల ఓ అమాయకుడు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి చెందిన మహేష్ సూచనతో అమర్ అనే వ్యక్తి విద్యుత్ స్తంభంపై పనుల కోసం ఎక్కినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బంది ఎల్సీ (లైన్ క్లియర్) ఇచ్చినట్లు చెప్పినా, పనులు కొనసాగుతుండగానే సబ్‌స్టేషన్ వద్ద నుంచి అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడినట్లు సమాచారం. దీంతో స్తంభంపై పనిచేస్తున్న అమర్‌కు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి, పై నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనపై మాజీ సర్పంచ్ భూమయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వర్తించాల్సిన జూనియర్ లైన్‌మెన్ గోపాల్ సక్రమంగా డ్యూటీలు చేయకుండా, బినామీ ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని ప్రమాదకర పనులు చేయిస్తున్నాడని ఆరోపించారు. ఇది ఒక్కరోజు సమస్య కాదని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, సబ్‌స్టేషన్ వద్ద కొంతమంది ప్రైవేట్ వ్యక్తులతో కలిసి మద్యం సేవిస్తూ విధులు నిర్వహిస్తున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మద్యం సేవించి డ్యూటీలో ఉండటం ఒక పెద్ద తప్పిదమైతే, ఎల్సీ ఇచ్చిన తర్వాత కూడా లైన్ ఆన్ చేయడం వంటి ఘటనలు మరింత ప్రమాదకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు ప్రజాప్రతినిధులు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# గిరిజన తండాలో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ తేజస్వినిరాజేందర్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని టిక్య దేవమ్మ గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సామ్యతాండాలో నీటి సమస్యతో బాధపడుతున్నామని గిరిజన సోదరులు స్థానిక సర్పంచ్ తేజస్విని రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే బోర్ వేయించడం జరిగింది. ఆ బోరులో నీరు పుష్కలంగా పడడంతో గిరిజన సోదరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన జనసైనికులు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** పట్టణంలోని 28,32 వార్డులకు చెందిన 100 మంది జనసైనికులు నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని రఘురామ్ నాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భం గా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ అందరూ ఒక్కటిగా పార్టీ కోసం కృషి చేయాలని, క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ఒకే ఒక్క పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎల్లప్పుడూ ప్రతీ కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్తకు అన్ని వేళల, అన్ని విధాలుగా అండగా నిలుస్తామ ని హామీ ఇచ్చారు. మరలా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయలన్నారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు మూలపర్తి అర్జునరావు, అఖిల్, నీలం నాగభూషణం, లంకా రాజశేఖర్ ఆధ్వర్యంలో గంట రాజు, గంటా సతీష్ యంద్రపల్లి సన్నీ, మెండెం రాజు, మెండెం బాబు, కోటే కిరణ్, కోటే రమేష్ పట్టెం కన్నా నక్క శ్రీనివాస్ నక్క జాన్ బన్నీ మొదలైన వారితోపాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ జీవో ప్రతుల దహనం




**విజేత, సత్తుపల్లి :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీయూసీఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి లోని సింగరేణి క్వార్టర్స్‌లో కేంద్ర జీవో ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ ఖమ్మం జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడే సందర్భంగా కార్మికులు తమ రక్తం చిందించి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క కలం పోటుతో రద్దు చేసిందని విమర్శించారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించిన అనేక చట్టాలను కూడా ప్రస్తుత ప్రభుత్వం బలహీనపరిచిందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లేబర్ కోడ్స్‌ను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఈ కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమ్మె హక్కు, జీతాల పెంపుదల హక్కులను హరించే విధంగా ఈ కోడ్స్ ఉన్నాయని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు పవన్, కుమార్, రమేష్, మరేశ్వరి, నాగమణి, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర అధ్యయనం, ఆచరణతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

## జార్జిరెడ్డి పిడిఎస్ యు






**విజేత ఖమ్మం ప్రతినిధి :-** అధ్యయనం, ఆచరణతోనే విద్యార్థులు,యువత ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల సమస్యలు సవాళ్ల అంశం పై అవగాహన సెమినార్ ను జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత స్థాయిలో అవగాహన సెమినార్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూరాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ ఎస్.నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విశ్లేషించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, నిరుద్యోగ భయం, ప్రైవేటీకరణ వల్ల పెరుగుతున్న విద్యా ఖర్చులు, నైపుణ్యాల లోపం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు సమగ్ర అవగాహనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, సోషల్ మీడియా ప్రభావంపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం కాకుండా విద్యా, సామాజిక చైతన్యానికి ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా విద్యార్థుల ఆధీనంలో ఉండాలి కానీ విద్యార్థులు, యువత సోషల్ మీడియా ఆధీనంలోకి వెళ్లకూడదని, అది వారి సమయం, ఆలోచనలను నియంత్రించే స్థితికి వెళ్లకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు.సమాజంలో ఎదురవుతున్న నిరుద్యోగం, ప్రైవేటీకరణ, అసమానతల విద్యా వంటి విధానాలను సంఘటితంగా, సామూహికంగా ఎదుర్కోవాలని సూచించారు. అధ్యయనం, పోరాటం లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ భానోత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కేవలం పాఠ్యాంశాల జ్ఞానం మాత్రమే కాకుండా సామాజిక అవగాహన, వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని తెలిపారు. డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు రాంబాబు మాట్లాడుతూ, విద్యార్థులు సూక్ష్మ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని విజయ తీరాలకు చేరాలని అన్నారు. సృజనాత్మక ఆలోచనలను, పెంపొందించుకోవాలని సూచించారు. ప్రముఖ న్యాయవాది శిరీష మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కులు అమలుకు ఐక్య పోరాటాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌లో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాము, జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల , జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ కాలేజ్ కమిటీ నాయకులు, నర్మద, మాన్విత ప్రణవ్, సౌజన్య, సింధు స్వాతి, అలేఖ్య, సంధ్య.తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంతోషమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి







**విజేత తాండూరు :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో దాదాపు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళామణులందరి కీ శుభాకాంక్షలు తెలియజేశారు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. అంతకుముందు ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని ఆర్టీసీ డీఎం సురేష్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రత్యేక ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేశామని తెలిపారు. బస్సు సర్వీసులు సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీతో సమన్వయం చేసి కొత్త బస్సులను ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం వల్ల అనేక నిరుపేద మహిళలకు ఎంతో లాభదాయకంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు గారు, మాజీ డీసీసీ మాజీ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గౌడ్, కర్ణం పురుషోత్తం, ప్రభాకర్ గౌడ్ తో పాటు పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పలువురు పాల్గొన్నారు

# పరిపాలన అధికారి పదవికి వన్నెతెచ్చిన మురళీధర్ రావుకు ఘనంగా పదవి విరమణ మహోత్సవం



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**కలెక్టర్ కార్యాలయంలో తలమానికమైన పరిపాలన అధికారి పదవికి వన్నె తెచ్చిన అధికారి మురళీధర్ రావు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఆర్ మురళీధర్ రావు ఆత్మీయ పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మురళీధర్ రావు సిన్సియర్, రెస్పాన్సిబుల్ అధికారి అని, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, కర్తవ్యం ఇతర ఉద్యోగుల కు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. రెవెన్యూశాఖలో30సంవత్సరాలు ప్రజలకు విశిష్ట సేవలు అందించడంలో ఆయన విధులు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, పారదర్శకతతో పనిచేస్తూ, కార్యాలయ పనితీరును మెరుగుపర్చడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు.ఇలాంటి అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లే పరిపాలన వ్యవస్థకు మరింత గౌరవం, విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మురళీధర్ రావును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్ టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకరయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్‌సిబ్బంది తదితరులు పదవీ విరమణ చేసిన మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు ఈ ప్రభుత్వం అనుసంధానంగా ఉంటూద ప్రజా ప్రభుత్వం పాలనందిస్తుందని ప్రజలకు తెలియజేయాలి







## ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం చేసేటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసి ప్రజలకు ఈ ప్రభుత్వం అనుసంధానంగా ఉంటూ ప్రజా ప్రభుత్వం పాలనందిస్తుందని ప్రజలకు తెలియ చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.మంగళవారం హైదరాబాద్ నుండి చీఫ్ సెక్రటరీ రామ కృష్ణా రావు, వైద్య, పంచాయతి రాజ్, మున్సిపల్, మైనింగ్ కార్యదర్శులతో ఏప్రిల్ 2వ తేదీన ప్రజాపాలన .. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు తెలియచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి వచ్చిన నిధులు వివరించి గ్రామాభివృద్ధికిఉపయోగించుకునేవివరాలనుతెలియచేయాలన్నారు. ప్రజాపాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నామని, క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని. అలాగే ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలతో పాటు బడ్జెట్ కేటాయించిన ఇన్సూరెన్స్, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజనం గురించి గ్రామసభల్లో వివరించాలని తెలిపారు. గ్రామసభలకు విధి విధానాలు జారీ చేశామని ఆ ప్రకారం గ్రామ, వార్డు సభలకు ప్రజా ప్రతినిధుల ను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామ సభ ప్రారంభానికి. ముందు రాష్ట్ర గీతం అలపించాలని, తదుపరి సీఎం సందేశం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వినిపించాలని తెలి పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, వ్యవసాయ బోర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సన్న బియ్యం తదితర పథకాలపై లబ్దిదారులతో మాట్లాడించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూజిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్వహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఇతెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 1వ తేదీ బుధవారం జిపి కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని తెలిపారు. గ్రామ సభల్లో



ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని తెలిపారు. బడ్జెట్ లో ప్రతిపాదించిన నూతన పథకాలు, ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు గురించి ప్రజలకు తెలియ చేయాలన్నారు. ప్రారంభించడానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని వినిపించాలి తదుపరి, సీఎం సందేశం, లబ్ధిదారుల సందేశం తదుపరి గ్రామ, వార్డు సభలు సమస్యలు తెలుసుకోవాలని తెలి పారు. ప్రతి వార్డుకు ప్రత్యేక అధికారులను నియమించి వార్డు సభ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సీపీఓ జవహర్, డిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## దళితమిత్ర యువజన సంఘం ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో

## ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ ఆర్థిక సహాయం



**విజేత చేవెళ్ల :** అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. మానసిక ఒత్తిడితో ఇటీవల అల్లావాడ గ్రామానికి చెందిన శివగాళ్ల యాదయ్య ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 2011-12 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ.12,500 సేకరించిన నగదును మంగళవారం మృతుని దశదినకర్మ రోజు మృతుని తల్లి నీలమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళితమిత్ర యువజన సంఘం గ్రామ ఇంచార్జ్ శివగాళ్ల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు పానుగంటి ప్రవీణ్ శివగాళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లవాడ గ్రామ 5వ వార్డ్ మెంబర్ శివగల్ల సత్యానందం పాల్గొన్నారు.

# యావపూర్ గ్రామంలో సిసి రోడ్ల ను ప్రారంభించిన

## గ్రామ సర్పంచ్ చాకలి శివ లీల లక్ష్మణ్

## చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ కృషి మరువలేనిది

## 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ 10 లక్షల నిధులతో గ్రామంలో సిసి రోడ్ల పనులు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ సాకలి శివలీల లక్ష్మణ్ పేర్కొన్నారు వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ పామేనా భీమ్ భరత్ కృషితో గ్రామంలో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి 10 లక్షల నిధులు కేటాయించడం సంతోషకరమని బీమ్ భరత్ కృషితో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో వివిధ పనులు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ కూడా తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని గ్రామ సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్, వార్డు మెంబర్లు, మరియా సంజీవ్, కుమార్, గ్రామస్తులు. రాములు, అశోక్, మహేందర్, మల్లయ్య, సత్యనారాయణ, అనంతయ్య, నర్సింలు, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిన తెప్పోత్సవంతో పునర్వైభవం



**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామంలో దేవాలయ కమిటీ,గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పట్టు వస్త్రాలతో,ప్రత్యేక పూలమాలలతో, ఆభరణాలతో అలంకరించిన దేవతామూర్తులకు కల్యాణమండపంలో అర్చక స్వాములు వేదమంత్రాల నడుమ వైభవంగా కళ్యాణం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంతో కన్నుల పండువగా తిలకించారు. భక్తుల గోవింద నామాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం మహాఅన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.సాయంకాల సమయాన శ్రీనివాసుడు పున: ప్రారంభించిన కోనేరులో రెండు దశాబ్దాల తర్వాత వైభవంగా తెప్పోత్సవం జరుపుకోవడం జరిగింది. ఉత్సవాన్ని తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

# యర్రవరం పాఠశాలలో స్టెమ్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** మండలంలోని యర్రవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలతో నిర్మించబడిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణిత శాస్త్ర ప్రయోగశాలను మంగళవారం ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యాప్రభ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతూ, అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా కృషితో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులుగా విలువైన సేవలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులకు సన్మాన సత్కార్యములునిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,కూటమి శ్రేణులు మేడిశెట్టి బాబీ,బస ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,సూరిబాబు,తోట వెంకటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయుడు ఎన్.కన్నబాబు,కమిటీ చైర్మన్ పంపిన వీర వెంకట సత్యనారాయణ ప్రసాద్,ఉపాధ్యాయులు గుమ్మడి నాగరాజు,గరికి వీర వెంకట సత్యనారాయణ,శామ్యూల్ సన్,కోట వీర వెంకటేశ్వర్, కే.రమణ, దట్టెంజ్యోతి, జి.స్వరూపారాణి, గుమ్మడి సత్యవేణి,కుంజం శైలజ,తదితరులు పాల్గొన్నారు.

## పూరిళ్లు అగ్గికి ఆహుతి నాలుగు ఇళ్లు బూడిద,ఏలూరు ఫిలదిల్ఫియా వారు సహాయం





**విజేత వేలేరుపాడు :** వేలెరుపాడు మండలంలోని చిగురుమామిడి గ్రామంలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించి నాలుగు పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదాన్ని చూసి చలించి ఏలూరు రెవ. పిన్ని అబ్రహం (పిన్ని ఫెయిత్ మినిస్ట్రీ) వారు కొంత సహాయమును బియ్యం వస్త్రాలు నిత్యవసర వస్తువులు వండుకోవడానికి గిన్నెలు ప్రస్తుతానికి ఉండటానికి తారుబల్ ఇచ్చి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కొందరు (పిన్ని ఫెయిత్ మినిస్ట్రీ సభ్యులు) జి.ఎస్.ఈ.ఎల్సి దైవ సేవకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రేమ్ కిరణ్ యాకోబు బర్నబాసు సుధాకర్ తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమని ఊహిస్తున్నారు. ఒక గృహానికి మంటలు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగిసిపడగా, వెంటనే పక్కనే ఉన్న మరో మూడు ఇళ్లకు మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో చంద్రమోహన్ సత్యాలు, చిన్న సురేష్, ఎక్కల శ్రీను, రింగు బాబు లకు చెందిన ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పినప్పటికీ, భారీ ఆస్తి నష్టం సంభవించింది. గృహాలలో ఉన్న వస్త్రాలు, నగదు, సహా అన్ని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. పూరిళ్లు కావడంతో ఇళ్లలోని ప్రతి వస్తువు బూడిదై బాధితులు నిరాశ్రయులయ్యారు.

## ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో సర్పంచులకు ఘన సన్మానం



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ప్రజలకు చేరువగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఐదేళ్లు పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్న సర్పంచుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు.ఏలేశ్వరం మండల సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ మంగళవారం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఎంపీడీవో రామరాజు వర్మ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ,జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ కూటమి శ్రేణులతో కలిసి సర్పంచులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి జ్ఞాపికలు,బట్టలు అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఆయా గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల చేసిన కృషి అభినందనీయమన్నారు.భవిష్యత్తులో వారు మరెన్నో పదవులు చేపట్టి గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,పెంటకోట మోహన్,సుంకర సత్యనారాయణ,బుద్ధ సూర్య ప్రకాష్,భీశెట్టి అప్పలరాజు,సూతి వీరకృష్ణ ప్రసాద్,యిజనగిరి ప్రసాద్,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,పలివెల శ్రీనివాస్,పెంటకోట శ్రీధర్,పసల సూరిబాబు, నూకతాటి ఈశ్వరుడు,మండల పరిధిలో సర్పంచులు,ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శి ఉపాధ్యాయులు

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్






**విజేత,. దేవరకొండ :** స్థానిక దేవరకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 38 సంవత్సరాలపాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించి దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందుతున్న రెబెకా సదానందం గౌరవప్రదంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుండి విద్యను ఆయుధంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన రెబెకా సదానందం మూడు దశాబ్దాలకు పైగా కాలం పాటు అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు. గ్రామీణ ప్రాంత బాలికలకు విద్యా ప్రాధాన్యతను చాటి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని ఆయన అభినందించారు. ఇలాంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తూ, ఉపాధ్యాయుల పాత్రను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు అనంతరం రెబెకా సదానందం గారికి పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానం చేసి, విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా, సుఖ శాంతియుతంగా కొనసాగాలని ఆయన కాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి, ఎంఇఓ మాతృ నాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్?

## డీసీఎంలు ఢీకొని ఇరువురికి గాయాలు



**విజేత గజ్వేల్ :** డీసీఎంలు డి కొన్న సంఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం గణేష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.మసాయి పేట గ్రామానికి చెందిన హరికృష్ణ తన డీసీఎం టి ఎస్ యుఫ్ 0213 లో కోళ్ల దాన తీసుకోని తిగుల్ గ్రామానికి వెళ్ళుతుండగా అందాజా 4 గంటల సమయంలో గణేష్ పల్లి గ్రామానికి రాగానే భువనగిరి నుండి గజ్వేల్ వైపు వస్తున్నా టి ఎస్ 24 టి 1760 నుంబర్ గల డీసీఎం డ్రైవర్ తిగుల్ వైపు వెళ్తున్న డీసీఎం ను డి కొట్టాడు.ఈ ఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. గణేష్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు పోలీసువారికి సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా ఢీ కొట్టిన డీసీఎం వివరాలు కుర్రు శ్రీనివాస్ బోత్తగట్టూరు గ్రామం తరిగొప్పుల మండలం జనగామ జిల్లాగా గుర్తించారు.ఎస్ఐ దామోదర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరటి కోళ్ల పెంపకంతో ఆర్థిక అభివృద్ధి ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం





**విజేత . బుట్టాయగూడెం :** బుట్టాయగూడెం మండలం కోట రామచంద్రపురం పంచాయతీ ఎర్రాయగూడెం లో బౌ- అండ్ యారో సంస్థ ద్వారా మొదటి విడతగా 100 మంది గిరిజన రైతులకు పెరటి కోళ్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత కోసం వివిధ స్వచ్ఛంద సంస్థలు పెరటి కోళ్ళను అందిస్తున్నాయని అన్నారు. ఈ పెరటి కోళ్ళ పెంపకంతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన సూచించారు . బౌ అండ్ యారో సంస్థ ద్వారా ఒక్కొక్క రైతుకు 50 కోళ్లు, మేత, మేత బాక్స్ లు, వాటర్ కేన్లు వంటి సామానులను రైతులకు అందించిన సంస్థను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, బౌ- అండ్ యారో సంస్థ చైర్మన్ సధో శివరావు, బౌ-అండ్ యారో సంస్థ సి ఇ ఓ మణికంఠ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, జి సి సి డైరెక్టర్ మడకం కన్నపరాజు,మడకం వీరస్వామి, మడకం వెంకటేశ్వరరావు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, మండల ఉపాధ్యక్షులు కేరం వెంకటేశ్వరరావు,పశువర్ధక శాఖ ఏ డి రమణయ్య, ఎ సత్యనారాయణ(అబ్బులు) పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో తై బజార్ వేలం పాట రూ 6,22 వేల 700 కు తొల్లి మాదాజీ సొంతం



**విజేత తాండూరు :** బషీరాబాద్ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ఆధ్వర్యంలో, ఎంపీడీవో సంపత్ కుమార్, పాలకవర్గం, గ్రామ ప్రజలు, అధికారుల సమక్షంలో 2026- 27 సంవత్సరానికి తై బజార్ వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో మహమ్మద్ ఇసాక్, తొల్లి మాదాజీ, మంజు హామద్ ,మహమ్మద్ మాజద్అలీ, నలుగురు వేలంలో నువ్వా నేనా అన్నట్టు పోటీ పడగా తొల్లి మాదాజీ రూ 6,22,700కు అత్యధిక బీట్‌తో తై బజార్ హక్కులను కైవసం చేసుకోవడం జరిగింది.తై బజార్ సొంతం చేసుకున్నారు.తొల్లి మాదాజీ ముందుగా 1,50,000 రూపాయలు గ్రామపంచాయతీకి చెల్లించాలని నిర్ణయించడం జరిగింది, గత సంవత్సరం తైబజార్ సుమారు నాలుగు లక్షల 50 వేలు మాత్రమే వేలంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం రెండు లక్షల పైన గ్రామ పంచాయతీకి ఆదాయం వస్తుందని పంచాయతీ పాలకవర్గం సంతోష వ్యక్తం చేశారు, ఇట్టి వేలంలోతైబజార్ ను కైవాసం చేసుకున్న తొల్లి మాదాజీకి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, అధికారులు, గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్



రజాక్, గ్రామ కార్యదర్శి నర్సింహులు గౌడ్, పాలకవర్గం వార్డ్ మెంబర్స్ సాబన్న, మహిళలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల భావాలను దెబ్బతీసే చర్యలు సరికాదు

రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ కార్తిక్ రెడ్డి ఆగ్రహం



**విజేత రాజేంద్రనగర్ :** క్రైస్తవ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా అధికారులు తీసుకున్న చర్యలు సబబు కాదని బారసా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్తిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుద్వేల్ సర్కిల్ కార్యాలయం పక్కనున్న స్థలాన్ని క్రైస్తవులు గతంలో నుంచి క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వంటి పర్వదినాల సందర్భంగా ప్రార్థనలు నిర్వహించేందుకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు పిండప్రధాన కార్యక్రమాలు కూడా అదే ప్రదేశంలో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిలో అకస్మాత్తుగా అధికారులు ఆ స్థలంలో ప్రహరీ గోడ నిర్మించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. క్రైస్తవుల సంప్రదాయాలు, విశ్వాసాలను గౌరవిస్తూ ఆ ప్రదేశంలో కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కార్తిక్ రెడ్డి కోరారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యుత్ ఎల్ఈడీ బల్బుల బహూకరణ..

కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా చిలుకూరి మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రూ. 49,600 వేల విలువచేసే 16 విద్యుత్ ఎల్ఈడీ బల్బులు, చిలుకూరి వెంకట్రాంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారులు రూ. 18,600 వేల విలువచేసే 6 ఎల్ఈడీ బల్బులు, పిడిసిల్ల గ్రామానికి చెందిన ఎల్ఐసి క్లబ్ నెంబర్ శ్రీనివాస్ వాళ్ళ అమ్మ జ్ఞాపకార్థం రూ.18,600 వేల విలువచేసే 6 విద్యుత్ ఎల్ఈడీ బల్బులను బహుకరించి, గ్రామంలోని విద్యుత్ ఎల్ఈడీ బల్బుల వెలుగుల్లో వారి అమ్మానాన్నల చిరునవ్వులను వెతుక్కుంటున్నారని గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి అభినందించారు. కనిపెంచిన తల్లిదండ్రులను కనికరం లేకుండా అనాథ ఆశ్రమాలకు పంపించే ఈ రోజుల్లో ఇలాంటి గొప్ప మనసున్న మనసులు నేటి సమాజానికి మార్గదర్శం అవుతారని, వీరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుంటే అన్ని గ్రామాలు అభివృద్ధిలో ముందుకు పరుగెడతాయని సర్పంచ్ వెంకట్ రెడ్డి అన్నారు. వారు బహూకరించిన ఎల్ఈడీ బల్బులను సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి దగ్గరుండి బల్బులను విద్యుత్ సిబ్బందిచే అమర్చారు.

## గణేష్ పల్లి రహదారి పై ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం

డ్రైవర్లకు పలు గాయాలు, ధ్వంసమైన డీసీఎంలు



**విజేత గజ్వేల్ :** ప్రజ్ఞాపూర్ నుండి భువనగిరి వెళ్లే రహదారిలో ఎదురెదురుగా వస్తున్న రెండు డీసీఎం లు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయని మర్కూక్ ఎస్ఐ దామోదర్ తెలిపారు. ఎస్సై దామోదర్ తెలిపిన వివరాల్లోకి వెళితే మర్కూక్ మండలం గణేష్ పల్లి గ్రామ రహదారిపై మాసాయిపేట నుండి జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి ఒక డీసీఎం లో కోళ్ల దాన తీసుకువస్తుండగా, భువనగిరి నుండి గజ్వేల్ వైపు ఎదురుగా వస్తున్న మరోక డీసీఎం అతివేగంగా, అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ ఎదురుగావచ్చి మరొక డీసీఎం ను డికొన్నదని నిర్ధారించినట్లు ఎస్సై దామోదర్ తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంలో కోళ్ల దాన ఉన్నటువంటి డీసీఎం పూర్తిగా ధ్వంసం అయినట్లు గుర్తించి, ఆజాగ్రత్తగా వచ్చిన డీసీఎం డ్రైవర్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్ఐ దామోదర్ వెల్లడించారు.

## ఎలక్ట్రిక్ 3-వీలర్ కొనుగోలుదారుకు షాకింగ్ న్యూస్..! కేంద్రం నిర?యంతో ఇకపై..




ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద లక్ష్యాన్ని సాధించింది. దీంతో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు సబ్సిడీలను ఉపసంహరించుకోవాలని కేంద్రం నిర?యించిన్నట్టుగా తెలిసింది. ఇదే విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు. త్రీ-వీలర్ విభాగంలో విద్యుత్ వ్యాప్తి అంచనా ప్రకారం 32శాతానికి పెరిగింది, ఈ పథకాన్ని రూపొందించినప్పుడు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న స్థాయి కంటే ఇది ఎక్కువగానే రీచ్ అయింది. ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత, జాతీయ స్థాయిలో ప్రత్యక్ష మద్దతు ఇకపై అవసరం లేదని కేంద్రం భావిస్తున్నట్టుగా సమాచారం. బదులుగా రాష్ట్ర ప్రభుత్వాలు ముందంజలో ఉండాలని కోరుకుంటుంది. కాలుష్య స్థాయిలను తగ్గించడానికి, ఎలక్ట్రానిక్ వాహనాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా అనేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే సెంట్రల్ సర్కార్ ప్రతిష్టత్మకంగా చేపట్టిన డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల లక్ష్యాన్ని చేరుకుంది. ఈ పథకం లక్ష్యం దాదాపు 2.9 లక్షల 5 కేటగిరీ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు అమ్మకాలు సాధించబడింది. దీంతో డ్రైవ్ పథకం కింద విద్యుత్ త్రిచక్ర వాహనాలకు సబ్సిడీలను తొలగించింది. అవును,.. ప్రభుత్వం తన లక్ష్యాన్ని చేరుకున్న క్రమంలో ఈ నిర?యం తీసుకున్నట్టుగా తెలిసింది. కేంద్ర ప్రభుత్వ నిర?యంతో ఇకపై త్రిచక్ర వాహనాల కొనుగోలుపై ప్రజలు ఎటువంటి సబ్సిడీ లభించదు. ఈ నిర?యం వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్ వాటా 32శాతానికి పెరిగింది. ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను త్రీ-వీలర్ మార్కెట్‌లో 20-30శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం ఇప్పుడు సాధించినట్టుగా ఒక అధికారి పేర్కొన్నారు. పరిశ్రమ కూడా ఈ నిర?యంతో ఏకీభవిస్తోందని చెప్పారు. 5 కేటగిరీ కోసం 2.88 లక్షల వాహనాల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని కూడా సాధించారు. 2025లో 7.5 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. వీటిలో 60శాతం %జుఎ%లు ఉన్నాయి. ద్విచక్ర ఎలక్ట్రిక్ వాహనాలలో (%వ-2ఔ%) ప్రవేశం 7.5శాతం మాత్రమే. లక్ష్యం 25 లక్షల యూనిట్లు, కానీ ఇప్పటి వరకు 18.3 లక్షల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ సంఖ్య 23 లక్షలకు చేరుకుంటుందని అంచనా. అందువల్ల ద్విచక్ర వాహనాలకు సబ్సిడీ వచ్చే ఆర్థిక సంవత్సరం 2026-27లో కూడా కొనసాగే అవకాశం ఉంది. కొత్త సంవత్సరం ప్రారంభంలో కొత్త నిర?యం తీసుకోబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఈ లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తోంది. అనేక రాష్ట్రాలు తమ సొంత పథకాలు, ప్రోత్సాహకాలను ప్రవేశపెడుతున్నాయి. వచ్చే నెలలో కొత్త ప్యాకేజీ ప్రకటించబడవచ్చునని తెలుస్తోంది. ఇతర రాష్ట్రాలు కూడా రిజిస్ట్రేషన్ ఫీజు తగ్గింపులు, ఇతర ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఇకపోతే, నాలుగు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చాలా తక్కువగా ఉందని, కాబట్టి అక్కడ కూడా రాష్ట్ర స్థాయి మద్దతు అవసరం అంటున్నారు. డ్రైవ్ పథకం 14,000 ఎలక్ట్రిక్ బస్సులు, 5,643 ట్రక్కులకు మద్దతు ఇస్తుంది. అయితే, వాహనాలు ఇంకా టెస్ట్ ట్రయల్ దశలో ఉన్నందున వీటికి డిమాండ్ అంతగా లేదని అంటున్నారు. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు అతిపెద్ద సవాలు అని, ప్రైవేట్ సర్వీస్ ప్రొవైడర్లు ముందుకు రావాలని పరిశ్రమ నిపుణులు అంటున్నారు.

## ఆధార్ కార్డ్‌లో పేరు మార్చడం ఇప్పుడంతా ఈజీ కాదు! రూల్స్ మారిపోయాయి.. నేమ్ అప్డేట్ చేయాలంటే?



ఆధార్ కార్డు పేరు మార్పు నిబంధనలను కఠినతరం చేసింది. పూర్తి పేరు లేదా ఇంటిపేరు మార్పునకు కేవలం అఫిడవిట్ కాకుండా, గెజిట్ నోటిఫికేషన్ తప్పనిసరి. చిన్న స్పెల్లింగ్ తప్పులకు అవసరం లేదు. మోసాలను నిరోధించడానికి ఈ నూతన నియమాలు అమలులోకి వచ్చాయి. ఆధార్ కార్డ్‌లో పేరు, అడ్రస్ లేదా ఏదైనా అప్డేట్ చేయాలంటే.. చాలా మంది అదెంత సేపు చిటికెలో అయిపోతుందని అనుకుంటారు. అనేక ఆధార్ కార్డుల్లో తప్పులు దొర్లడంతో ప్రభుత్వం చాలా సులువుగా కార్డ్‌ను అప్డేట్ చేసేందుకు అనేక అవకాశాలు ఇచ్చింది. కానీ ఇకపై ఆధార్ కార్డులో పేరు మార్చుకోవడం అంత ఈజీ కాదు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ రూల్స్‌ను కఠినతరం చేసింది. ఇప్పుడు పేరు మార్పుకు కేవలం అఫిడవిట్ సరిపోదు. దీని కోసం మీరు గెజిట్ నోటిఫికేషన్, సుదీర ప్రక్రియ అవసరం అవుతుంది. గతంలో స్థానిక కౌన్సిలర్ నుండి ఒక లేఖ లేదా నోటరీ చేయబడిన సాధారణ అఫిడవిట్ సరిపోయేది, ఇప్పుడు మీరు మీ పేరులో మార్పులు చేస్తుంటే (మీ పూర్తి పేరును మార్చడం లేదా ఇంటిపేరును జోడించడం/తొలగించడం వంటివి), %ఖ×ణూ×%కి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అవసరం కావచ్చు. గుర్తింపు మోసాన్ని నిరోధించడానికి, పత్రాల ప్రామాణికతను నిర్ధారించడానికి ఈ కఠినమైన నియమాలు రూపొందించారు. అయితే మీ పేరులో స్వల్ప స్పెల్లింగ్ దిద్దుబాటు మాత్రమే ఉంటే, మీకు గెజిట్ అవసరం ఉండకపోవచ్చు. మీరు మీ పేరును పూర్తిగా మారుస్తుంటే, లేదా వివాహం తర్వాత మీ ఇంటిపేరును మారుస్తుంటే, మీ వద్ద ఎటువంటి ద ృఢమైన రుజువు లేకపోతే, గెజిట్ నోటిఫికేషన్ అవసరం. ఈ ప్రక్రియలో మీరు మొదట ఒక అఫిడవిట్ సిద్ధం చేయాలి. తరువాత, మీరు మీ పేరు మార్పును రెండు వార్తాపత్రికలలో (ఒకటి ఆంగ్లంలో, మరొకటి స్థానిక భాషలో) ప్రకటించాలి. చివరగా ఈ అన్ని పత్రాలు, ఫోటోలు, దరఖాస్తును భారత ప్రభుత్వ ప్రచురణ విభాగానికి పంపాలి. మీ కొత్త పేరు అధికారిక గెజిట్‌లో ప్రచురించబడిన తర్వాత అది చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుంది. కొన్నిసార్లు గెజిట్ నోటిఫికేషన్ ఉన్నప్పటికీ సిస్టమ్ అప్డేట్‌ను అంగీకరించడంలో విఫలమవుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు నేరుగా UIDAI హెల్ప్‌లైన్ నంబర్ 1947 కు కాల్ చేయవచ్చు లేదా help@uidai.net.in కు ఇమెయిల్ చేయవచ్చు. గెజిట్ నోటిఫికేషన్ అనేది ఏ ప్రభుత్వ శాఖ కూడా విస్మరించలేని శక్తివంతమైన ఆయుధం

## ఐపీఎల్‌లో విషాదం.. ముంబై హోటల్ గదిలో

# బీసీసీఐ బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్ మృతి

**కోసం బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బ్రిటన్ పౌరుడు ఇయాన్ విలియమ్స్ లాంగ్‌ఫోర్డ్ మార్చి 24 నుంచి ముంబైలోని ఒక ప్రముఖ హోటల్‌లో ఉంటున్నారు. ఐపీఎల్ ప్రసార విధుల్లో ఉన్న ఈయన హోటల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది.**






ఐపీఎల్ 2026 సందడి మధ్య ఒక్కసారిగా విషాదం అలుముకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతున్న తరుణంలో, ఐపీఎల్ ప్రసార విధుల్లో ఉన్న ఒక విదేశీ నిపుణుడు హోటల్ గదిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం కలకలం రేపింది. బిసిసిఐ కోసం బ్రాడ్‌కాస్ట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న బ్రిటన్ పౌరుడు ఇయాన్ విలియమ్స్ లాంగ్‌ఫోర్డ్ మార్చి 24 నుంచి ముంబైలోని ఒక ప్రముఖ హోటల్‌లో ఉంటున్నారు. మార్చి 29న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయన తన హోటల్ గదికి (రూమ్ నంబర్ 2715) చేరుకున్నారు. అయితే, మార్చి 30న ఉదయం హోటల్ సిబ్బంది ఫోన్ చేసినా ఆయన స్పందించలేదు. అనుమానం వచ్చిన సిబ్బంది మాస్టర్ కీతో గది తలుపులు తీసి చూడగా, ఇయాన్ నేలపై అపస్మారక స్థితిలో పడి ఉండటం చూసి షాక్‌కు గురయ్యారు. వెంటనే హోటల్ డాక్టర్‌ను పిలిపించగా, ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

పోలీసుల దర్యాప్తు షురూ

ఈ ఘటనపై ముంబైలోని మెరైన్ డ్రైవ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇయాన్ విలియమ్స్ మరణానికి గల కారణాలు ఏంటి అది సహజ మరణమా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. హోటల్ గదిలో లభించిన ఆధారాలను సేకరించడంతో పాటు, సిసిటివి దృశ్యాలను కూడా పరిశీలిస్తున్నారు. విదేశీ పౌరుడు కావడంతో ఈ విషయాన్ని బ్రిటన్ రాయబార కార్యాలయానికి కూడా సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ లాంటి భారీ టోర్నీ జరుగుతున్న సమయంలో ఇలాంటి ఘటన జరగడం ప్రసార విభాగం సిబ్బందిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

హై స్కోరింగ్ మ్యాచ్ తర్వాత విషాదం

ఇయాన్ విలియమ్స్ చివరిసారిగా విధులు నిర్వహించిన ముంబై ఇండియన్స్ ‌వ కేకేఆర్ మ్యాచ్ అత్యంత హోరాహోరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన కేకేఆర్ 219 పరుగుల భారీ స్కోరు సాధించగా, ముంబై ఇండియన్స్ ఆ లక్ష్యాన్ని మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. స్టేడియంలో అభిమానులు గెలుపు సంబరాల్లో మునిగి ఉండగా, తెర వెనుక పని చేసే ఒక సాంకేతిక నిపుణుడు ఇలా ప్రాణాలు కోల్పోవడం క్రికెట్ ప్రేమికులను కలచివేస్తోంది.

## టీమిండియా సెలెక్ట్ చేయకపోతే మా దేశానికి వచ్చేయ్..

# వైభవ్ సూర్యవంశీకి ఆ దేశం బంపర్ ఆఫర్

**భారత క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఎక్కడ చూసినా 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ బీహార్ సెన్సేషన్, తన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తున్నాడు.**



భారత క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఎక్కడ చూసినా 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ బీహార్ సెన్సేషన్, తన బ్యాటింగ్‌తో ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపిస్తున్నాడు. తాజాగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 17 బంతుల్లోనే 52 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ నేపథ్యంలో వైభవ్ గురించి ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు చేసిన ఒక ట్వీట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

ఐస్‌లాండ్ క్రికెట్ ఏమందంటే

వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడుతున్న తీరుకు ముగ్ధులైన ఐస్‌లాండ్ క్రికెట్ బోర్డు సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది. “ఒకవేళ టీమిండియా వైభవ్‌ను సెలెక్ట్ చేయకపోతే, అతను ఐస్‌లాండ్ తరఫున ఆడేందుకు కావాల్సిన నాలుగు ఏళ్ల క్వాలిఫికేషన్ పీరియడ్ పూర్తి చేసినా.. అప్పటికి కూడా అతను టీనేజర్‌గానే ఉంటాడు. ఇది కేవలం ఒక ఊహ మాత్రమే” అంటూ సరదాగా ట్వీట్ చేసింది. అంటే వైభవ్ అంత చిన్న వయసులో అంతటి ప్రతిభను కనబరుస్తున్నాడని వారు చెప్పకనే చెప్పారు.

సినిమాను తలపించే ప్రయాణం

వైభవ్ సూర్యవంశీ ప్రయాణం ఏదో సినిమా కథలా సాగుతోంది. ఐపీఎల్ 2025 వేలంలో రాజస్థాన్ రాయల్స్ ఈ కుర్రాడిని రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత పిన్న వయస్కుడైన మిలియనీర్‌గా వైభవ్ రికార్డు సృష్టించాడు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది ప్రపంచాన్నే తన వైపు తిప్పుకున్నాడు. అండర్-19 భారత జట్టులోనూ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ ఇప్పుడు ఐపీఎల్ 2026లో ప్రకంపనలు సృష్టిస్తున్నాడు.

సీఎస్కేపై వీరవిహారం

తాజాగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన పోరులో వైభవ్ సూర్యవంశీ బ్యాట్ పట్టుకుంటే స్టేడియం హోరెత్తిపోయింది. కేవలం 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి, సీఎస్కే బౌలర్లను చీల్చి చెండాడాడు. అటాకింగ్ క్రికెట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్న ఈ కుర్రాడిని చూసి దిగ్గజ క్రికెటర్లు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వైభవ్ లాంటి టాలెంట్ ఉంటే భవిష్యత్తులో టీమిండియాకు తిరుగుండదని ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు.

## ఇంగ్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ..

# హింటిచ్చిన మాజీ ప్లేయర్

**ఐపీఎల్ 2026లో తొలి ప్రదర్శనతోనే వైభవ్ సూర్యవంశీ సత్తా చాటాడు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.**

ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ యంగ్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ కిరాక్ ఇన్నింగ్స్ తో మారోసారి హాట్ టాపిక్ గా మారాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 15 బంతుల్లోనే ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ చేసిన ఈ యంగ్ ప్లేయర్.. తన దూకుడు ఏంటో చెప్పకనే చెప్పాడు. 14 ఏళ్లకే ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బుడ్డోడు.. ఏకంగా సెంచరీ బాది ఔరా అనిపించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా 15వ ఏట అడుగుపెట్టిన వైభవ్.. అంతర్జాతీయ క్రికెట్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఆమేరకు తన బ్యాటింగ్ ను కూడా మార్చుకుంటున్నాడు. జాతీయ జట్టులోకి ఎప్పుడు ఎంట్రీ ఇస్తాడంటూ సోషల్ మీడియాలోనూ కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మైకెల్ వాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈసారి ఇంగ్లాండ్ పర్యటించే భారత జట్టులో వైభవ్ సూర్యవంశీ కి చోటు ఇవ్వాలని బీసీసీకి సూచించాడు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. వైభవ్ సూర్యవంశీ భారత జట్టులోకి ఎంట్రీ ఎప్పుడు ఇస్తాడోనని ఎదురుచూస్తున్నాను. ఐపీఎల్ 2026 సీజన్ తొలి మ్యాచ్ లోనే తన బ్యాటింగ్ పవర్ చూపించిన వైభవ్.. తన ఉద్దేశ్యం ఏంటో చెప్పాడు. తన ఆటలో చాలా పరిణితి కనిపిస్తోంది. ఈసారి ఇంగ్లాండ్ పర్యటించే భారత జట్టులో ఈ అబ్బాయిని చూడాలని కోరుకుంటున్నాను. ఒకవేళ నేను బీసీసీఐలో ఉంటే, కచ్చితంగా వైభవ్ సూర్యవంశీకి భారత జట్టులో చోటిచ్చేవాడిని. అయితే, డైరెక్ట్ గా బరిలోకి దింపకుండా, కనీసం టీమిండియా డ్రెస్సింగ్ రూంలో ఉంచేలా చూడాలి. పరిస్థితులను అర్థం చేసుకుంటాడు. ఇలా కొంత అనుభవాన్ని కూడా తను పెంచుకుంటాడు. వైభవ్ సూర్యవంశీ రావడం వల్ల జైస్వాల్ కు ఎటువంటి సమస్యలేదు. ఓ ఎండ్ లో జైస్వాల్ ఉండడం వల్ల వైభవ్ కు ఎంతో స్వేచ్ఛ దొరుకుంతుంది. దీంతో తన సహజ సిద్ధమైన ఆటతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు’ అంటూ చెప్పుకొచ్చాడు. మరి బీసీసీఐ ఈ ఇంగ్లాండ్ ప్లేయర్ వ్యాఖ్యలను పట్టించుకుంటుందా, లేదా అనేది చూడాలి. ఏది ఏమైనా, వైభవ్ సూర్యవంశీ మాత్రం ఇలాంటి తుఫాన్ ఇన్నింగ్స్ లు మరెన్నో ఆడాలని, త్వరలోనే భారత జట్టులోకి ఎంట్రీ ఇవ్వాలని కోరుకుందాం.

# ఐపీఎల్ 2026 బ్యూటీ వార్  కావ్య మారన్‌కు పోటీగా అనన్యా బిర్లా- ఆస్తిలో ఎవరు ఎక్కువ

**కావ్య మారన్ వర్సెస్ అనన్యా బిర్లా- ఆదిత్య బిర్లా గ్రూప్ ఆర్‌సీబీని కొనుగోలు చేయడంతో తెరపైకి అనన్య- సోషల్ మీడియాలో పెరిగిపోయిన ఫాలోవర్లు- ఎప్పటిలాగే సన్‌రైజర్స్ క్వీన్ అంటూ కావ్యను వెనకేసుకొస్తున్న ఫ్యాన్స్.**





ఐపీఎల్ అంటే కేవలం సిక్సర్లు, ఫోర్ల వర్షమే కాదు.. గ్లామర్ హంగామా కూడా. ప్రతి సీజన్‌లో మైదానంలో ఆటగాళ్లు ఎంతగా అలరిస్తారో, గ్యాలరీలో ఉండే ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటారు. ఇప్పటివరకు ఐపీఎల్ అనగానే అందరికీ గుర్తొచ్చేది సన్‌రైజర్స్ హైదరాబాద్  సీఈఓ కావ్య మారన్. ఆమె ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే 2026 సీజన్‌లో ఈ బ్యూటీ వార్ సరికొత్త మలుపు తిరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు  జట్టును ఆదిత్య బిర్లా గ్రూప్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకోవడంతో, ఆ జట్టు ముఖచిత్రంగా అనన్యా బిర్లా ఎంట్రీ ఇచ్చారు. దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో కావ్య వర్సెస్ అనన్య పోరు మొదలైంది. పూర్తి వివరాల్లోకి వెళితే!

అనన్యా బిర్లా ఎంట్రీ- ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ

ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ. 16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్‌సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమె రాకతో సోషల్ మీడియాలో అనన్య ఫాలోవర్ల సంఖ్య ఒక్కసారిగా 4 లక్షల నుంచి 2 మిలియన్లకు పైగా పెరిగిపోయింది. నెటిజన్లు ఆమెను ‘నేషనల్ క్రష్‘ అని, ఆర్‌సీబీకి దొరికిన ‘లక్కీ చార్మ్‘ అని కొనియాడుతున్నారు. ఆమె ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి.

కావ్య మారన్ హవా- తగ్గని ఆరెంజ్ ఆర్మీ క్రేజ్

మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో ఆమె చేసే హడావుడి, గ్రౌండ్‌లో టీమ్ గెలిచినప్పుడు ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కాని వారుండరు. ఇప్పుడు అనన్యా బిర్లా గట్టి పోటీ ఇస్తున్నా, సన్‌రైజర్స్ ఫ్యాన్స్ మాత్రం “ఎవరు వచ్చినా కావ్య మారన్ స్థానం వేరు“ అంటూ సోషల్ మీడియాలో గట్టిగా వాదిస్తున్నారు. కావ్యానే ఐపీఎల్ రియల్ క్వీన్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

సోషల్ మీడియా బజ్- కెమెరాలు ఎవరి వైపు

మార్చి 28న జరిగిన ఆర్‌సీబీ వర్సెస్ ఎస్‌ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్యల మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. దీంతో ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరిపై మీమ్స్, ఎడిట్స్ వైరల్ అవుతున్నాయి. “ఐపీఎల్ డాటర్స్“ అలాగే “ఎవరి వైపు ఎక్కువ కెమెరాలు తిరుగుతాయి “ అనే హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. అనన్యను ‘న్యూ కావ్య మారన్‘ అని కొందరు అంటుంటే, ఎస్‌ఆర్‌హెచ్ ఫ్యాన్స్ మాత్రం కావ్యానే సీనియర్ అని, ఆమె ఇన్వాల్వ్‌మెంట్ వేరని వెనకేసుకొస్తున్నారు.

అనన్యా బిర్లా ప్రొఫైల్!

అనన్యా బిర్లా ఫ్యామిలీ సపోర్ట్ వల్ల హైలెట్ అయిన అమ్మాయి కాదు. ఆమె కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంటున్నారు. వ్యాపారవేత్త అలాగే ఇంటర్నేషనల్ పాప్ సింగర్ కూడా. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న ఆమె, 17 ఏళ్ల వయసులోనే ‘స్వతంత్ర మైక్రోఫిన్‘ సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలో కూడా ఆమెకు గొప్ప పేరుంది. ఆమె పాడిన ఇంగ్లీష్ సాంగ్స్ ప్లాటినం సర్టిఫికేషన్ కూడా పొందాయి. ఇప్పుడు క్రికెట్ రంగంలోకి అడుగుపెట్టడం ఆమె కెరీర్‌లో మరో పెద్ద మలుపు.

కావ్య వర్సెస్ అనన్య- నెట్ వర్త్ లెక్కలివే!

డబ్బు పరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. వ్యక్తిగత ఆస్తుల పరంగా కూడా అనన్యదే పైచేయి. అయితే ఐపీఎల్ మేనేజ్‌మెంట్ క్రికెట్ ఆపరేషన్స్‌లో కావ్యకు ఎక్కువ అనుభవం ఉంది. సన్‌రైజర్స్ ఈస్ట్రన్ కేప్ వంటి ఇతర దేశాల లీగ్ జట్లను కూడా ఆమె విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇప్పుడు అనన్య కూడా అదే స్థాయిలో ఆర్‌సీబీని నడిపిస్తారో లేదో చూడాలి.

పాత తరం ఓనర్లు వర్సెస్ యంగ్ జనరేషన్

గతంలో ఐపీఎల్ అనగానే నీతా అంబానీ, ప్రీతి జింటా, జూహీ చావ్లా పేర్లు వినిపించేవి. వారి నాయకత్వంలో ఆయా జట్లు ఎన్నో విజయాలు సాధించాయి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. యువతరం ప్రతినిధులుగా కావ్య మారన్, అనన్యా బిర్లా సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నారు. వీరు కేవలం ఓనర్లుగానే కాకుండా, సోషల్ మీడియా ఐకాన్స్‌గా మారిపోయారు. గ్లామర్ బిజినెస్ వ్యూహాలను కలగలిపి ఐపీఎల్‌ను మరో స్థాయికి తీసుకెళ్తున్నారు. నిజానికి ఈ బ్యూటీ వార్ వల్ల ఐపీఎల్‌కు గ్లామర్ పెరగడమే కాకుండా వ్యూయర్‌షిప్ కూడా పెరుగుతోంది. మైదానంలో జట్ల మధ్య పోటీ ఎలా ఉన్నా, గ్యాలరీలో ఈ లేడీ ఓనర్ల సందడి ప్రేక్షకులకు కనువిందు చేస్తోంది. ఈ సీజన్‌లో ఈ ఇద్దరు ‘వైరల్ గర్ల్స్‘ లో ఎవరి టీమ్ కప్పు గెలుస్తుందో చూడాలి.

# ముల్లన్‌పూర్‌లో ఢీ కొట్టనున్న టీ20లకు పనికిరానోళ్లు.. బీసీసీఐకి ఇచ్చిపడేసేందుకు ఇద్దరు రెడీ




గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగే మ్యాచ్‌లో అందరి దృష్టి శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌లపైనే ఉంటుంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు టీ20 క్రికెట్‌లో తమను తాము నిరూపించుకోవాలని చూస్తున్నారు. గుజరాత్ జట్టుకు గిల్, సాయి సుదర్శన్‌ల ఓపెనింగ్ జోడి బలంగా ఉండగా, పంజాబ్ జట్టు శ్రేయస్, ప్రభ్‌సిమ్రన్, ప్రియాన్ష్ ఆర్యలపై అధిక అంచనాలు పెట్టుకుంది.  ఐపీఎల్‌లో నాలుగో మ్యాచ్ మంగళవారం పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ జట్ల మధ్య జరగనుంది. ముల్లన్‌పూర్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్‌ల కెప్టెన్సీ అందరి దృష్టిని ఆకర్షించనుంది. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ మధ్య జరిగే ఈ మ్యాచ్ కేవలం రెండు జట్ల మధ్య పోరు మాత్రమే కాదు, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తరచుగా పక్కనపెడుతోన్న ఇద్దరు భారత బ్యాట్స్‌మెన్‌ల మధ్య పోరాటం కూడా. సంజు సామ్సన్‌కు అవకాశం కల్పించేందుకు, భారత టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను టీ20 ప్రపంచ కప్ జట్టు నుంచి తొలగించారు. భారత్ రికార్డు స్థాయిలో మూడో టీ20 ప్రపంచ కప్ గెలిచినప్పటికీ, ఈ ఐపీఎల్ సీజన్ గిల్‌కు కీలకమైనదిగా పరిగణిస్తున్నారు. 2023 నుంచి ఐపీఎల్‌లో గిల్ కంటే విరాట్ కోహ్లీ మాత్రమే ఎక్కువ పరుగులు చేశాడు. కానీ, ఇప్పుడు ప్రశ్న కేవలం చేసిన పరుగుల గురించే కాదు, స్ట్రైక్ రేట్ గురించి కూడా. గిల్ కెరీర్ టీ20 స్ట్రైక్ రేట్ సుమారు 138గా ఉంది. అయితే గత సీజన్‌లో 155కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి అతను పర్వాలేదనిపించాడు. గుజరాత్ టైటాన్స్ 2022లో తమ తొలి సీజన్‌లోనే టైటిల్ గెలుచుకుని, అప్పటి నుంచి నిలకడగా రాణిస్తోంది. గత సంవత్సరం, ఈ జట్టు మూడవ స్థానంలో నిలిచింది. కానీ ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. గుజరాత్ జట్టుకు మరోసారి గిల్, సాయి సుదర్శన్‌ల ఓపెనింగ్ జోడీయే అతిపెద్ద బలంగా నిలవనుంది. గత సీజన్‌లో సాయి సుదర్శన్ 759 పరుగులు చేసి జట్టు తరఫున అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. మరోవైపు, పంజాబ్ కింగ్స్ విషయానికి వస్తే , మరోసారి చాలా వరకు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పైనే ఆధారపడి ఉంటుంది. శ్రేయస్ ఐపీఎల్‌లో అత్యంత నమ్మకమైన కెప్టెన్‌లలో ఒకడిగా నిలిచాడు. మూడు వేర్వేరు జట్లను ఫైనల్స్‌కు నడిపించాడు. అతను 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు, 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు, గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌కు నాయకత్వం వహించాడు. గత సీజన్‌లో శ్రేయస్ 604 పరుగులు చేసి, 175కు పైగా స్ట్రైక్ రేట్‌తో టాప్ 10 రన్-స్కోరర్లలో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. అయినప్పటికీ, అతనికి ఆసియా కప్, టీ20 ప్రపంచ కప్‌లలో చోటు దక్కలేదు. గత సీజన్‌లో ఫైనల్‌కు చేరినప్పటికీ, న్యూ చండీగఢ్‌లో ఆడిన ఐదు మ్యాచ్‌లలో కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించిన పంజాబ్, ఈసారి తమ సొంతగడ్డ రికార్డును మెరుగుపరుచుకోవాలని చూస్తోంది. స్క్వాడ్‌లు: గుజరాత్ టైటాన్స్: సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జోస్ బట్లర్(కీపర్), గ్లెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, ఎం షారుఖ్ ఖాన్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, రషీద్ ఖాన్, కగిసో రబడ, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, జాసెన్ హోల్డర్, ల్యూక్ వుడ్, వాషింగ్టన్ సుందర్, టామ్ బాంటన్, కుల్వంత్ కేజ్రోలియా, అనుజ్ రావత్, మానవ్ సుతార్, కుమార్ కుషాగ్రా, అర్షద్ ఖాన్, గుర్నూర్ బ్రార్, నిశాంత్ సింధు, అశోక్ శర్మ. పంజాబ్ కింగ్స్: ప్రియాంష్ ఆర్య, ప్రభ్‌సిమ్రాన్ సింగ్(కీపర్), శ్రేయాస్ అయ్యర్(కెప్టెన్), అజ్మతుల్లా ఒమర్జాయ్, మార్కస్ స్టోయినిస్, శశాంక్ సింగ్, సూర్యాంశ్ షెడ్జ్, బెన్ ద్వార్షుయిస్, యుజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, మార్కో జాన్సెన్, విజయ్‌కుమార్ వైషక్, లాకీ ఫెర్గూసెన్, విష్ణు వినోద్, ప్రవీణ్ దుబే, బార్లెట్, యశ్ ఠాకూర్, నెహాల్ వధేరా, హర్‌ప్రీత్ బ్రార్, కూపర్ కొన్నోలీ, మిచెల్ ఓవెన్, హర్నూర్ సింగ్, ముషీర్ ఖాన్, పైలా అవినాష్, విశాల్ నిషాద్.

# ధోనితో అందుకే మాట్లాడలేదు.. CSK రీయూనియన్ వివాదంపై జడేజా ఏమన్నాడంటే

**చెన్నై సూపర్ కింగ్స్  అభిమానుల్లో ప్రస్తుతం ఒకే చర్చ నడుస్తోంది. సీఎస్‌కే ప్లేయర్ల రీయూనియన్ సందర్భంగా రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీతో ఎందుకు మాట్లాడలేదు? వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయా అనే అనుమానాలు సోషల్ మీడియా వేదికగా సంచలనంగా మారింది. తాజాగా జడేజా ఈ విషయంపై స్పందించాడు.**




ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలో చెన్నై సూపర్ కింగ్స్ పాత, కొత్త ఆటగాళ్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రీయూనియన్ కార్యక్రమం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఈ వేడుకలో జట్టులోని దాదాపు అందరూ స్టార్ ఆటగాళ్లు కనిపించినప్పటికీ, జడేజా, ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం కెమెరాలకు చిక్కింది.  ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలో చెన్నై సూపర్ కింగ్స్ పాత, కొత్త ఆటగాళ్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక రీయూనియన్ కార్యక్రమం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ఈ వేడుకలో జట్టులోని దాదాపు అందరూ స్టార్ ఆటగాళ్లు కనిపించినప్పటికీ, జడేజా, ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం కెమెరాలకు చిక్కింది. దీంతో వీరిద్దరి మధ్య మళ్ళీ కోల్డ్ వార్ మొదలైందా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వివాదం తెగ ట్రెండ్ అవుతోంది. ఈక్రమంలో ఈ వివాదంపై స్పందించిన జడేజా, అది కేవలం సాంకేతిక కారణమే తప్ప మనస్పర్థలు కావని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో వీరిద్దరి మధ్య మళ్ళీ కోల్డ్ వార్ మొదలైందా అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వివాదం తెగ ట్రెండ్ అవుతోంది. ఈక్రమంలో ఈ వివాదంపై స్పందించిన జడేజా, అది కేవలం సాంకేతిక కారణమే తప్ప మనస్పర్థలు కావని స్పష్టం చేయడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. ఆ సంఘటన గురించి జడేజా మాట్లాడుతూ.. “నేను రీయూనియన్‌కు వెళ్లే ముందే మా ‘మహీ భాయ్‘కి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారో అడుగుదామనుకున్నాను. కానీ ఆ సమయంలో ఆయన ఫోన్ స్విచాఫ్‌లో ఉంది. వేడుక జరిగే ప్రదేశంలో కూడా చాలా రద్దీగా ఉండటం, వేర్వేరు కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల మేమిద్దరం మాట్లాడుకునే అవకాశం దక్కలేదు. అంతే తప్ప మా మధ్య ఎలాంటి గొడవలు లేవు,“ అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ధోనీకి ఫోన్ చేయడం కంటే ఆయనను నేరుగా కలవడమే కష్టమని, ఎందుకంటే ఆయన ఎప్పుడు ఫోన్ వాడుతారో ఎవరికీ తెలియదని జడ్డూ సరదాగా వ్యాఖ్యానించాడు. ఆ సంఘటన గురించి జడేజా మాట్లాడుతూ.. “నేను రీయూనియన్‌కు వెళ్లే ముందే మా ‘మహీ భాయ్‘కి ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారో అడుగుదామనుకున్నాను. కానీ ఆ సమయంలో ఆయన ఫోన్ స్విచాఫ్‌లో ఉంది. వేడుక జరిగే ప్రదేశంలో కూడా చాలా రద్దీగా ఉండటం, వేర్వేరు కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల మేమిద్దరం మాట్లాడుకునే అవకాశం దక్కలేదు. అంతే తప్ప మా మధ్య ఎలాంటి గొడవలు లేవు,“ అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ధోనీకి ఫోన్ చేయడం కంటే ఆయనను నేరుగా కలవడమే కష్టమని, ఎందుకంటే ఆయన ఎప్పుడు ఫోన్ వాడుతారో ఎవరికీ తెలియదని జడ్డూ సరదాగా వ్యాఖ్యానించాడు. గతంలో 2022 ఐపీఎల్ సమయంలో కెప్టెన్సీ మార్పుల వల్ల జడేజా, ధోనీ మధ్య విభేదాలు వచ్చాయని వార్తలు వచ్చాయి. అయితే 2023 ఫైనల్‌లో జడేజా ఆఖరి బంతికి ఫోర్ కొట్టి జట్టును విజేతగా నిలిపిన తర్వాత, ధోనీ అతడిని ఎత్తుకుని సంబరాలు చేసుకోవడంతో ఆ వార్తలకు తెరపడింది. ఇప్పుడు మళ్ళీ ఇలాంటి చిన్న చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని జడేజా అభిమానులను కోరాడు. ధోనీ తనకు ఎప్పుడూ గురువు, మార్గదర్శి అని ఆయన గౌరవాన్ని ఎప్పటికీ తగ్గించనని జడ్డూ పునరుద్ఘాటించాడు. గతంలో 2022 ఐపీఎల్ సమయంలో కెప్టెన్సీ మార్పుల వల్ల జడేజా, ధోనీ మధ్య విభేదాలు వచ్చాయని వార్తలు వచ్చాయి. అయితే 2023 ఫైనల్‌లో జడేజా ఆఖరి బంతికి ఫోర్ కొట్టి జట్టును విజేతగా నిలిపిన తర్వాత, ధోనీ అతడిని ఎత్తుకుని సంబరాలు చేసుకోవడంతో ఆ వార్తలకు తెరపడింది. ఇప్పుడు మళ్ళీ ఇలాంటి చిన్న చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని జడేజా అభిమానులను కోరాడు. ధోనీ తనకు ఎప్పుడూ గురువు, మార్గదర్శి అని ఆయన గౌరవాన్ని ఎప్పటికీ తగ్గించనని జడ్డూ పునరుద్ఘాటించాడు. ఈ రీయూనియన్ వివాదంపై జడేజా ఇచ్చిన స్పష్టతతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పసుపు జెర్సీలో ఈ ఇద్దరు దిగ్గజాలు కలిసి ఆడుతుంటే చూడటమే తమకు పండగని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కానీ, జడేజా ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న సంగతి తెలిసిందే. సంజూ శాంసన్ ట్రేడ్ ద్వారా చెన్నై జట్టులోకి వచ్చాడు. ఈ రీయూనియన్ వివాదంపై జడేజా ఇచ్చిన స్పష్టతతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. పసుపు జెర్సీలో ఈ ఇద్దరు దిగ్గజాలు కలిసి ఆడుతుంటే చూడటమే తమకు పండగని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కానీ, జడేజా ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న సంగతి తెలిసిందే. సంజూ శాంసన్ ట్రేడ్ ద్వారా చెన్నై జట్టులోకి వచ్చాడు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com